నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 14°

మెదక్

గురువారం 4, జనవరి 2018 | ntnews.com ntmedak.com | పేజీలు : 16

బాధ్యతలు స్వీకరించిన కణ్ణన్

- జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు
- సంగారెడ్డిలో ఫైల్‌పై సంతకం చేసిన మాణిక్కరాజ్
- విధుల నుంచి రిలీవైన భారతి హోళికేరి



మెదక్ ప్రతినిధి,నమస్తే తెలంగాణ : జిల్లా కలెక్టర్‌గా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డిలోని ఆయన చాంబర్‌లో ఫైల్‌పై సంతకం చేసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాములు, పరిపాలన విభాగం అధికారులతో మాణిక్కరాజ్ కాసేపు సమావేశమయ్యారు. కాగా బదిలీ అయిన భారతి హోళికేరి విధుల నుంచి రిలీవ్ అయ్యారు. ఎలాంటి హంగు అర్భాటాల్లేకుండా కొద్దిమంది ఉన్నతాధికారులు ఆమెకు వీడ్కోలు పలికారు.



ఆయకట్టు రైతులకు
నీటి కబురు

ఘణపూర్ ఆయకట్టు రైతులకు శుభవార్త. ప్రాజెక్టు కింద ఆయకట్టుకు గురువారం నీటిని విడుదల చేయనున్నారు. ఈ మేరకు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆదేశాలతో రోజుకు 0.35 టీఎంసీల చొప్పున నీటిని విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏసయ్య తెలిపారు. దీంతో యాసంగి సాగుకు ఢోకా లేకుండా పోయింది. ప్రాజెక్టు కింద 21,625 ఎకరాలను నీరందించాలని లక్ష్యం కాగా, పరోక్షంగా 30 వేల ఎకరాలకుపైనే నీరందనుంది. వాస్తవానికి గతనెలలోనే ఆనకట్ట నుంచి నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే కాల్వల మరమ్మతు పనులు జరుగుతుండడంతో నీటి విడుదల ఆలస్యమైంది. ఈలోపు దుక్కులు దున్ని నార్లు పోసుకున్న అన్నదాతలు నీటికోసం ఎదురు చూడసాగారు. ఎట్టకేలకు నీటి విడుదల విషయం తెలిసి ఖుషీ అవుతున్నారు. ప్రాజెక్టు పరిధిలోని మెదక్, కొల్చారం, పాపన్నపేట మండలాల్లో 21,625 ఎకరాలకు 15 విడుతలుగా 4 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక పంటకు నీరందడమే గగనంగా ఉండేది. నీళ్ల కోసం కొట్లాటలు జరిగేవి. కోర్టుల్లో కేసులు వేసిన రోజులున్నాయి. స్వరాష్ట్రంలో మెతుకుసీమ ముద్దుబిడ్డ సీఎం అయ్యాక ఘణపూర్ ప్రాజెక్టు పరిధిలో రెండు పంటలకు నీళ్లివ్వాలని ఆదేశించడమే కాకుండా ఆయకట్టు ఆధునికీకరణకు రూ.100 కోట్లు కేటాయించారు. ఆనకట్ట ఎత్తు పెంచడంతోపాటు కాల్వల మరమ్మతు సంపూర్ణంగా పూర్తయితే వేలాది ఎకరాలకు సాగు నీళ్లు పుష్కలంగా అందనున్నాయి.

- మెదక్ ప్రతినిధి,నమస్తే తెలంగాణ

- నేడు ఘణపూర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల
- ఆయకట్టు రైతులకు యాసంగికి సాగునీరు
- మెదక్, పాపన్నపేట, కొల్చారం మండలాల రైతులకు తీపికబురు
- ప్రాజెక్టు పరిధిలో 21,625 ఎకరాలకు పుష్కలంగా నీళ్లు
- మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆదేశాలతో కదిలిన నీటిపారుదల అధికారులు
- దఫాలుగా విడుదలకు అధికారుల ప్రణాళిక
- 4 టీఎంసీలు 15 విడతలుగా రైతన్నలకు సాగునీరు
- దుక్కులుదున్ని, నాట్లకు సిద్ధంగా ఉన్న అన్నదాతలు

2





మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ట్రాన్స్‌కో అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపసభాపతి

పైసలున్నాయి
పని ఎందుకావట్లే ?

- కరెంటోళ్లు కరెక్టుగా పనిచేయడం లేదు..
- అన్ని పనులు పెండింగ్‌లోనే....
- మళ్లీ నాతో చెప్పించుకోకండి
- ట్రాన్స్‌కో ఏఈల పనితీరు బాగాలేదు
- నెల తర్వాత భేటీ అవుదాం..
- ఆలోపు పనులు పూర్తికాకుంటే చర్యలు తప్పవు
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి వార్నింగ్
- సాగుకు 24 గంటల కరెంటు సరఫరాపై ఆరా

3

మిషన్-3లో
4674 చెరువుల అభివృద్ధి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.985 కోట్లతో పునరుద్ధరణ పనులు
- 4వ విడుతలో 1600 చెరువుల అభివృద్ధికి రూ.400 కోట్లతో ప్రతిపాదనలు
- గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం చెరువులను పునరుద్ధరిస్తాం..
- ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ పద్మారావు

15



ఎస్టీయూ డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్



మెదక్, నమస్తే తెలంగాణః ఎస్టీయూ జిల్లా డైరీని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, ప్రణీద్‌కుమార్, జిల్లానాయకుడు సిద్ధిరాములు, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, వినయ్, నవీన్, రత్నాకర్, కుమార్, దుర్గరాంలు తదితరులు పాల్గొన్నారు.

పశువుల బీమాలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ లక్మారెడ్డి

మెదక్, నమస్తే తెలంగాణ : పాడి పశువులకు బీమా జిల్లాలో 4720 చేయించి రాష్ట్రంలోనే ఉమ్మడి మెదక్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గణప లక్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్మారెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సర్వసభ్య సమావేశం మెదక్‌లోని పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని పాడి రైతులు బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాడి రైతులు గోపాల మిత్రల సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఉత్తమ పాడి పశువులైన ఒంగోలు, సాహివాల్, గిర్‌దియోని, ముర్ర జాతి పశువులను పెంపొందించుకోవాలన్నారు. కవ్వం కదులాడిన ఇంట్లో కరువే ఉండదంటూ జిల్లాలో క్షీర విప్లవం సృష్టించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని పాడి రైతులకు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికో పాడి పశువు, గొర్రెల పంపిణీని దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు పరుస్తున్నారని గోపాల మిత్రలు ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం గోపాల మిత్రలకు గౌరవ వేతనం పెంచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు రాంజీ, వెంకటస్వామి, బక్కయ్య, కార్యవర్గ సభ్యులు ఆర్.నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పండరి యాదవ్ శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన రాష్ట్ర మానిటరింగ్ అధికారి



రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

అల్లాదుర్గం : అల్లాదుర్గంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలికల, కస్తూర్బాపాఠశాల, చిల్వెర ఉన్నత పాఠశాలలను రాష్ట్ర మానిటరింగ్ అధికారి భానుప్రకాష్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు బోధనా పద్ధతులు, ఎల్ఈపీ, త్రీహర్స్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఏ పద్ధతిలో బోధిస్తున్నారు అని వివరాలు సేకరించారు.విద్యార్థులకు ఎలా చదువాలో పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య,హెచ్‌ఎంలు ఉన్నారు.

ఏడుపాయల్లో వేలం పాట వాయిదా

పాపన్నపేట: ఏడుపాయల జాతర, మాఘ అమావాస్యకుగాను టెంట్లు, వేయడం, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడం తదితర హక్కుల పొందడానికి బుధవారం నిర్వహించిన వేలం పాటను వాయిదా వేశారు. అనుకున్న రీతిలో ధర పలుకపోవడంతో వీటిని వాయిదా వేస్తున్నట్లు ఏడుపాయల చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఈవో వెంకటకిషన్‌రావు వెల్లడించారు. ఈ వేలం పాట మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని చైర్మన్, ఈవోలు వెల్లడించారు.


యాసంగికి..సాగు నీరు

- మెదక్, పాపన్నపేట, కొల్చారం మండలాల రైతులకు తీపికబురు
- మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం
- నేడు ఘణపూర్ నుంచి 0.35 టీఎంసీల నీటి విడుదల
- 4 టీఎంసీలు 15 విడతలుగా రైతన్నలకు సాగు నీరు

మెదక్ ప్రతినిధి,నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడు సంవత్సరాల నుంచి ఘణపూర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని రైతులకు యాసంగి సాగుకు ఇబ్బందులు లేకుండా నీటి విడుదల చేస్తుంది. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి చొరవతో రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టు పరిధిలోని రైతులకు సాగు నీరందిస్తున్నారు. గతంలో నీటి విడుదల చేయాలంటే ధర్నాలు రాస్తారోకోలు జరిగేవి. చివరకు హెచ్‌ఆర్సీలో రైతులు కేసులు వేయాల్సిన పరిస్థితులు ఉండేవి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఘణపూర్ ప్రాజెక్టు అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రాజెక్టును ఆధునీకరించి పూర్వ వైభవం సంతరించుకునేలా తీర్చిదిద్దారు. మంత్రి హరీశ్‌రావు ఆలోచనలకు అనుగుణంగా రైతాంగానికి ప్రతి ఏట సాగు నీరు అందుతుంది. ప్రాజెక్టు పరిధిలో యాసంగి సాగుకు నీటి విడుదలకు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. అందుకు అనుగుణంగా మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం సింగూరు నుంచి ఘణపూర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జిల్లా అధికారి ఏసయ్య నమస్తే తెలంగాణ ప్రతినిధికి తెలిపారు. ఆయకట్టు పరిధిలోని మెదక్, పాపన్నపేట, కొల్చారం మండలాల రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న యాసంగి సాగుకు ప్రభుత్వం నీటిని విడుదల చేస్తుంది. నేడు సింగూరు నుంచి ఘనపూర్ ఆయకట్టు రైతులకు 0.35 టీఎంసీల నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు ఇరిగేషన్ ఈఈ ఏసయ్య తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలు మెదక్, పాపన్నపేట, కొల్చారం మండలాల రైతులు యాసంగి సాగు కోసం నీటి విడుదల కోసం ఎదిరిచూస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం నీటి విడుదలకు నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల ముందే విడవాల్సిన నీరు కాలువల మరమ్మతుల తఆలస్యం జరిగింది. మొత్తం 4 టీఎంసీల నీటిని 15 విడతలుగా ప్రాజెక్టు పరిధిలోని రైతులకు సాగు నీరు అందించనున్నారు. దీంతో ప్రాజెక్టు పరిధిలోని మెదక్, కొల్చారం, పాపన్నపేట మండలాల్లో 21,625 ఎకరాలకు సాగు నీరు అందనుంది.

సాగుకు రైతులు సిద్ధం

ఆయకట్టు రైతులు పంటలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రాజెక్టు, ఎడమ, కుడి కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు దాదాపు పూర్తి కావచ్చింది. ఇంకా సిమెంట్ లైనింగ్ పనులు పూర్తయితే చివరి ఆకట్టు వరకు నీరందనుంది. 21,625 ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరించినప్పటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో దాదాపు 30 వేల ఎకరాల్లో పంటలు పండనున్నాయి.



నిండిన ఘనపురం ప్రాజెక్టు

నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం

జిల్లానీటి పారుదల శాఖ అధికారి ఏసయ్య



ఈ యాసంగికి ఘణపూర్ ప్రాజెక్టు కింద 21,625 ఎకరాలకు సాగు నీరుఇస్తాం. మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు ప్రణాళికలు రూపొందించాం. రైతులకు సాగు నీటిని అందించడం కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తున్నాం. నేడు 0.35 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నాం. మొత్తం 4 టీఎంసీల నీటిని 15 విడతలుగా విడుదల చేయాలని నిర్ణయించాం.

మెదక్ అభివృద్ధికి అహర్నిశలు కృషి

-స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చెత్తబుట్టల పంపిణీ

-డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



మహిళలకు చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ : పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని పద్మశాలి సంఘంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. అయితే మెదక్ మున్సిపాలిటీని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ముందుంచాలనే ఆలోచనతో మహిళలకు చెత్తబుట్టలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి వారికి అందించాలని సూచించారు. వర్మీ కంపోస్టు ద్వారా ఎరువు తయారవుతుందని దీనిని రైతులు పంటలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ఓడీఎఫ్‌ను సాధించామని, కానీ ప్రజలు మరుగుదొడ్లను వినియోగించడం లేదని అన్నారు. మెదక్ పట్టణాభివృద్ధికి మంత్రి కేటీఆర్ రూ.15 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని, దీంతో మెదక్ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మిషన్ భగీరథ కోసం రూ.50 కోట్లతో ఇంటింటికీ నల్లా నీటిని అందిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ మెదక్‌ను క్లీన్ సిటీగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఇప్పటికే మెదక్ మున్సిపాలిటీ ఓడీఎఫ్‌గా తయారైందని అలాగే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కూడా ముందుండేలా చూడాలని అన్నారు. అనంతరం మహిళలకు చెత్తబుట్టలను డిప్యూటీ స్పీకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు, కౌన్సిలర్లు అరునార్తి రమణ, సలాం, చంద్రకళ, విజయలక్ష్మీ, రాధ, మెప్మా పీఆర్పీ సునీత, సీవో సంధ్య, పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు



మెదక్, నమస్తే తెలంగాణః డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిని టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో బుధవారం క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, జిల్లా నాయకుడు జెల్ల సుధాకర్, ప్రభాకర్, నాగరాజుగౌడ్, శ్రీహరి రాజు, శివాజీ, అశోక్‌రెడ్డి, దుర్గయ్య తదితరులు ఉన్నారు

జిల్లా జాగృతి అధ్యక్షురాలికి సన్మానం



మెదక్, నమస్తే తెలంగాణః సావిత్రిబాయిపూలే జయంతి పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లో సావిత్రిబాయిపూలే అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లం మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాగృతి అధ్యక్షురాలు మల్లికను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా జాగృతి నాయకులు పాల్గొన్నారు.

ఓబీసీలు చైతన్యవంతులు కావాలి

మెదక్ మున్సిపాలిటీ : ఓబీసీలు చైతన్యవంతులు కావాలని ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహాయాదవ్ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 52 శాతం ఓబీసీలు రాజకీయ రంగంలో సమగ్రమైన పాత్రను నిర్వహించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనివ్వాలని అన్నారు.

రాజిపేట బాధితులకు చేయూత

మెదక్, నమస్తే తెలంగాణ: హవేళీఘణపూర్ మండలం రాజిపేటలో రెండు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఒక్కో కుటుంబానికి పది కిలోల చొప్పున బియ్యం, వస్త్రాలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శిరిగె ప్రభాకర్, బాధ్యులు వెంకట్‌గౌడ్, శంకర్‌గౌడ్, శివసాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సామగ్రి అందిస్తున్న సత్యసాయి సేవా సమితి

డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట: చిన్నశంకరంపేట టీఆర్ఎస్ నాయకులు బుధవారం మెదక్ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలిపిన వారిలో టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు రంగారావు, సర్పంచ్ సత్యనారాయణ, శ్రీనివాస్, నాగరాజు ఉన్నారు.



ఎందుకీ నిర్లక్ష్యం?

- అన్ని పనులు పెండింగ్‌లోనే....
- నిధులు ఉన్నా... పనులు జరగడంలేదు
- ట్రాన్స్‌కో ఏఈల పనితీరు బాగాలేదు
- నెల రోజుల తర్వాత మళ్లీ భేటీ అవుదాం..
- ఆర్‌ఏపీ డీఆర్‌పీ స్కీం కింద రూ.3 కోట్లు
- ఐపీడీఎస్ కింద రూ.6 కోట్లు మంజూరు
- ట్రాన్స్‌కో అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి


అధికారులను సమస్యలు అడుగుతున్న డిప్యూటీ స్పీకర్

మెదక్ మున్సిపాలిటీ : ఎందుకింత నిర్లిప్తత... అన్ని పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే.. పనులు చేయడంలో ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు.. పనుల విషయం మళ్లీ నాతో చెప్పించుకోకండి.. అని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ట్రాన్స్‌కో అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ పట్టణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, నూతన స్తంభాలు తదితర పనుల కోసం ఆర్‌ఏపీ డీఆర్‌పీ స్కీం కింద రూ.3 కోట్లు, ఐపీడీఎస్ ద్వారా రూ.6 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. అయినా ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఉదాసీనత కారణంగా పట్టణంలో విద్యుత్ పనులు కొనసాగడం లేదని పేర్కొన్నారు. ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలియడం లేదని అన్నారు. ఏఈల పనితీరు అస్సలు బాగాలేదని మండి పడ్డారు. నెల రోజుల తర్వాత మళ్లీ రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తా .. ఆ లోగా పనులు పూర్తికాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా కాంట్రాక్టర్లు కూడా విద్యుత్ స్తంభాలు తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాంట్రాక్టర్లు పనిచేయకపోతే నాకు ఫోన్ చేయండి అని కౌన్సిలర్లకు సూచించారు. ప్రభుత్వం 24 గంటలు కరెంటును సరఫరా చేస్తుందని తెలిపారు.

-ఆర్‌ఏపీ, డీఆర్‌పీ స్కీం కింద రూ.3కోట్లు.. ఐపీడీఎస్ కింద రూ.6 కోట్లు మంజూరు...

మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్‌ఏపీ డీఆర్‌పీ స్కీం కింద రూ.3 కోట్లు మంజూరు కాగా, ఐపీడీఎస్ కింద రూ.6కోట్లు మంజూరయ్యాయని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. అందులో ఆర్‌ఏపీ డీఆర్‌పీ స్కీం కింద రూ.3 కోట్లతో మెదక్ పట్టణంలో 48 నూతన ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారని, 18కి.మీ దూరం వరకు ఎల్‌టీ లైన్ 11కె.వి పాత కండక్టర్లను తీసివేయడానికి రూ.71 లక్షలు, థర్డ్ వైర్ నుంచి 4లైన్ వరకు రూ.11 లక్షలు, వార్డుల్లో కండక్టర్‌ను తీసి కేబుల్ వేయడానికి రూ.6 లక్షలు, విద్యుత్ లైన్లకు రూ.2 కోట్ల 5 లక్షలతో పనులు జరిగాయని తెలిపారు. అంతేకాకుండా ఐపీడీఎస్ కింద రూ.6 కోట్లు మంజూరు కాగా, అందులో 160 కేవీల 10 ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.30 లక్షలు, 100 కేవీ 40 ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.90 లక్షలు, 100 కేవీల వద్ద 160 కేవీలు 40 ట్రాన్స్‌ఫార్మర్లకు రూ.43లక్షలు, 5కి.మీ 11కేవీ లైన్‌తో పాటు 11కేవీ అండర్‌గ్రౌండ్ కేబుల్ రోడ్ క్రాసింగ్ 2 కి.మీలకు కోసం రూ.35 లక్షలు,కొత్తగా ఇండ్లు నిర్మించుకునే వారికి కొత్తగా 600 విద్యుత్ స్తంభాలకు రూ.95 లక్షలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనాథ్, డీఈ వెంకటరత్నం, కన్‌స్ట్రక్షన్ డీఈ మల్లేశం, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ రాజేశ్వర్, లైన్‌మెన్‌లు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కమిషనర్ పీవీవీడీ ప్రసాద్‌రావు, కౌన్సిలర్లు ఆర్‌కే శ్రీనివాస్, మాయ మల్లేశం, సలాం, మధుసూదన్‌రావు, సోహెల్, నాగయ్య, అరునార్తి రమణ, అంకం చంద్రకళ, బట్టి సులోచన, మెంగని విజయలక్ష్మి, రాధ, దొంతి లక్ష్మి, జ్యోతి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞప్తులు..

- 2వ వార్డులో 36 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని వైస్ చైర్మన్ రాగి అశోక్ తెలిపారు.
- తమ వార్డులో వోల్టేజీ తక్కువగా ఉంటుందని 5వ వార్డు కౌన్సిలర్ మెంగని విజయలక్ష్మి అన్నారు.
- విద్యుత్ స్తంభాలు నీళ్లల్లో ఉన్నాయని వాటి వల్ల షాక్ కొడుతుందని ప్రజలు భయపడుతున్నారని కౌన్సిలర్ అంకం చంద్రకళ తెలిపారు.
- 23వ వార్డులో విద్యుత్ వైర్లను ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ జ్యోతి తెలిపారు.
- 24వ వార్డు ముత్యాలమ్మ గుడి వద్ద వైర్లు కిందకు వేలాడుతున్నాయని కౌన్సిలర్ రాధ చెప్పారు.
- 14వ వార్డులోని ఖిల్లాకు వెళ్లే దారిలో వైర్లు తెగిపోతున్నాయని కౌన్సిలర్ రబ్బిన్‌దివాకర్ తెలిపారు.
- 21వ వార్డు హనుమాన్ దేవాలయం వద్ద వైర్లు తెగిపోతున్నాయని కౌన్సిలర్ దొంతి లక్ష్మి అన్నారు.
- 12వ వార్డులోని సురేశ్ దవాఖాన వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఉందని అన్ని కాలనీలకు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని కౌన్సిలర్ ఐతారం నర్సింహులు తెలిపారు.
- 2 సంవత్సరాలైనా ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇవ్వడం లేదని 13వ వార్డు కౌన్సిలర్ సులోచన అన్నారు.

సీఎం కేసీఆర్‌కు యేసుప్రభువు దీవెనలు ఉండాలి

డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి


కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ స్పీకర్

మెదక్, నమస్తే తెలంగాణ: రాష్ర్టాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు యేసుప్రభువు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి బిషప్ బంగ్లాలో బిషప్ సాలోమాన్ రాజ్ ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్‌కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం ముందుకెళ్తున్నరన్నారు. ముఖ్యంగా మెదక్ అభివృద్ధికి అన్ని రకాల సహకారం అందిస్తున్న బిషప్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. బిషప్ సాలోమాన్‌రాజ్ మాట్లాడుతూ చర్చి కాంపౌండ్‌లోని పురాతన దవాఖానను పునరుద్ధరించి సేవలందించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకుగాను రూ.2కోట్ల నిధులు సమకూర్చినట్లు వెల్లడించారు. త్వరలోనే వెటర్నరీ దవాఖానను ఏర్పటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్డు వెంట షాపింగ్ కాంప్లెక్స్ నిర్మణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. చర్చి కాంపౌండ్‌లో వెయ్యి మంది కూర్చునే ఆడిటోరియం అవసరముందని.. ఈ విషయంలో సీఎం మీ ద్వారా కలుస్తామని డిప్యూటీ స్పీకర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాగి అశోక్, ఏఎస్పీ నాగరాజుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, చర్చి ప్రేసిబేటరీ ఇన్‌చార్జీ రాబీన్‌సన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శరవేగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం

- త్వరలోనే రెండు లేన్ల రోడ్లు మంజూరు
- ఉగాది నాటికి పూర్తిస్థాయిలో తాగునీరు
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వెల్దుర్తి : త్వరలోనే నర్సాపూర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడతలో 600, రెండో విడతలో 600 ఇళ్ల చొప్పున నర్సాపూర్ నియోజకవర్గానికి మంజూరు అయ్యాయని, ముఖ్యమంత్రి వస్తే నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో 1500 నుంచి 2000 ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. రెండు వరుసల రోడ్ల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపించామని, మంజూరు కోసం రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నర్సారెడ్డితో చర్చించామని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో నూతన పంచాయతీ కోసం వంద వరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఉగాది నాటికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పూర్తిసాయిలో మిషన్‌భగీరథ తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు మండల పరిధిలోని ధర్మారం ఉపసర్పంచ్ సారబుద్దుల మల్లారెడ్డి తండ్రి మాణిక్యరెడ్డి(85) గత కొద్ది రోజుల క్రితం మృతిచెందగా మల్లారెడ్డి కుటుంబ సభ్యులను, సర్పంచ్ మేళ్ల విజయసత్యంగౌడ్ మామ లక్ష్మీనారాయణ అనారోగ్యం కారణంగా కాలును తీసివేయగా సర్పంచ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు.

24 గంటల విద్యుత్ అద్భుతం..

అన్ని వర్గాలకు 24 గంటల నిరంతరం విద్యుత్ సరఫరా అద్భుతమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుకునూర్‌లో విలేకర్లతో మాట్లాడారు. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా సీఎం అకుంఠిత దీక్షకు, పరిపాలన దక్షతకు నిదర్శమని, బంగారు తెలంగాణ సాధనలో భారీ ముందడుగు అన్నారు. చిన్న, మధ్య తరహా, కుటీర పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో మేలు చేస్తుందని, ఉత్పత్తిని పెంచడంతో పాటు ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మెదక్ ఏఎంసీ ఉపాధ్యక్షుడు కోదండ కృష్ణాగౌడ్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శేక్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, శాఖారం శ్రీను, వెంకటేశం, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



డిప్యూటీ స్పీకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జేసీ

మెదక్, నమస్తే తెలంగాణ : డిప్యూటీ స్పీకర్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డిని జేసీ నాగేశ్ బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మెదక్ ఆర్డీవో నగేశ్ మెదక్ తహసీల్దార్ యాదగిరి, ఆర్ఐ చరణ్, రెవెన్యూ సిబ్బంది లక్ష్మణ్‌లు ఉన్నారు. ఏఎస్పీ నాగరాజు డిప్యూటీ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Bank Specialist Officers Exam Special

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.

A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:

In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

1) **In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?**
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) **The new Foreign Secretary of India is..?**
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) **Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?**
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) **Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?**
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) **The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?**
a. India b. Australia
c. Norway d. Bhutan

6) **Name the country that has launched the world's largest human genome research project ?**
a. Japan b. China
c. Bhutan d. India

7) **Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?**
a. 30th b. 31st c. 32nd d. 34th

8) **Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?**
a. 59th b. 60th c. 63rd d. 61st

9) **Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?**
a. Israel b. Iran
c. Italy d. India

10) **The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?**
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) **Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?**
a. 70th b. 71st c. 74th d. 78th

12) **Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?**
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) **Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?**
a. Bronze b. Silver



c. Gold d. None

14) **Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?**
a.77th b.78th c.79th d.80th

15) **India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?**
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) **As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?**
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) **In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?**
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) **Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) **The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?**
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) **Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?**
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) **Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?**
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) **Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?**
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



23) **The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?**
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) **According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?**
a. China b. Japan
c. Myanmar d. India

25) **Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?**
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) **The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?**
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) **President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?**
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) **The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?**
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) **In which country, The world's tallest and longest glass floor bridge has been opened?**
a. Japan b. Bangladesh
c. China d. India

30) **India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?**
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

మెదక్
ntnews.com ntmedak.com

డిప్యూటీ స్పీకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్



మెదక్, నమస్తే తెలంగాణ : మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్‌లు బుధవారం డిప్యూటీ స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట పలువుర కౌన్సిలర్లు, కార్యాలయ పీఆర్వో జీవన్‌రావు తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అల్లాదుర్గం : రాష్ట్రంలోని అన్ని వర్గాలను అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ అన్నారు.బుధవారం జోగిపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి సంబంధించిన కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ చెందిన 21 చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఇంటి యువతుల పెండ్లిలకు ఇచ్చే ప్రభుత్వ కానుక కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం అని పేర్కొన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు పేద కుటుంబాల వివాహాలకు సహాయం చేయలేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 50వేల నుంచి రూ. 75వేలకు పెంచారని గుర్తు చేశారు.వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతరం విద్యుత్ అందివ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ వాహెద్,అల్లాదుర్గం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్‌రావు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్,ఎంపీటీసీలు చంద్రశేఖర్, గోపాల్,నాయకులు ప్రకాష్, అశోక్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పాపన్నపేట: మండల పరిధిలోని నార్సింగిలో బుధవారం ఉచిత గాలికుంటు నివారణ టీకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జు, జేవీవో ప్రభాకర్, ఎల్ఎస్‌ఏ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హవేళిఘణపూర్: మండల పరిధిలోని బ్యాతోల్ గ్రామంలో బుధవారం మండల వెటర్నరీ అధికారి లక్ష్మణ్ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణనారాయణరెడ్డి, పశువైద్యాధికారులు ఖాజాసలావుద్దీన్, విశ్వనాథం, శశిధర్, అహ్మద్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హవేళిఘణపూర్: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్నట్లు హవేళిఘణపూర్ గ్రామ సర్పంచ్ సునీతసాయిలు అన్నారు. బుధవారం గ్రామసభలో మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అవసరమైన తాగునీటిని సరఫరా చేసేందుకు గాను సింగిల్‌ఫేజ్ బోరుమోటార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని పలు వీధుల్లో మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ యాదగిరి, వార్డు సభ్యులు శ్రీపాల్, గణపతి, లలిత, నారాయణ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి

పెద్దశంకరంపేట: మరుగుదొడ్ల నిర్మాణ బిల్లులు చెల్లించడం లేదంటూ గ్రామస్తులు ఆందోళన చేశారు. బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఈవో నవీన్ మాట్లాడుతుండగా మహిళలు, గ్రామస్తులు కల్పించుకొని మరుగుదొడ్ల బిల్లులు చెల్లించడం లేదంటూ మండిపడ్డారు. వారంరోజుల్లో డబ్బులు చెల్లించని యెడల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈవో నవీన్ ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లుచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణం

గ్రామ సర్పంచ్ సువర్ణ

హవేళిఘణపూర్: గ్రామ ప్రజల సహకారంతో మరుగుదొడ్లు నిర్మించేలా కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సువర్ణనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఎస్సీ కాలనీలో రూ.5లక్షలతో అండర్ డ్రైనేజీ , సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలోని బ్యా తోల్ గ్రామంలో రూ.10లక్షలతో వైకుంఠధామానికి నిధులు మంజూరు చేయగా ఆ పనులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే గ్రామ ంలో కమ్యూనిటి భవన నిర్మాణంకు రూ. 5లక్షలు మంజూరు కాగా భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని సర్పంచ్ సువర్ణనారాయణరెడ్డి పేర్కొన్నారు.



హవేళిఘణపూర్: ః గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్డి

స్వచ్ఛతకు సహకరించాలి



రేగోడ్ : మాట్లాడుతున్న శిక్షకుడు శ్రీనివాస్

రేగోడ్: గ్రామంలో సంపూర్ణ స్వచ్ఛతను పాటించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శిక్షకుడు శ్రీనివాస్, గ్రామకార్యదర్శి రాములు కోరారు. మండల పరిధిలోని జగిర్యాల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ ప్రభు త్వ ం పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మనందరం వ్యక్తిగత శుభ్రతను పాటించి గ్రామం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కట్టుకున్న మరుగుదొడ్లను తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. చెత్తను ఆరు బయటపడవేయకుండా ప్రభుత్వం అందజేసిన రిక్షాలో, చెత్తబుట్టలో వేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు అనీల్‌కుమార్, సర్పంచ్ లక్ష్మీ రాములు,ఉపసర్పంచ్ నర్సింహులు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పనిసరి

అల్లాదుర్గం: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని టీవో టీ ట్రైనర్ లక్ష్మణ్ సూచించారు.మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో బుధవారం స్వయం సహాయక సం ఘాలకు,మహిళలకు పారిశుధ్యం,స్వచ్ఛభారత్,పౌష్టికాహారం,తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా పుడతాడని అన్నారు.ప్రతి ఒక్కరు నగదు రహిత లావాదేవీలను చేయాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సురేఖ కృష్ణాగౌడ్,పంచాయతీ కార్యదర్శి నారాయణ,జగన్,తదితరులు పాల్గొన్నారు

మెదక్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్ నంబర్లు

మెదక్	9392037100
మెదక్‌మున్సిపాలిటీ	9440189965
మెదక్ కలెక్టరేట్	9490010025
మెదక్ రూరల్	9989936308
చిన్నశంకరంపేట	9959041961
హవేళిఘనపూర్	9542522093
పెద్ద శంకరంపేట	9441216720
పాపన్నపేట	9396411142
టేక్మాల్	9949504071
రేగోడ్	9949987965
అల్లాదుర్గం	9441647810

డైస్ వివరాల నమోదు పరిశీలన

పెద్దశంకరంపేట: పాఠశాలల ప్రధానో పాధ్యాయులు నమోదు చేసిన పాఠశాలల వివరాలు తెలిపే డైస్ ఫారంలను ఎంపిక చేసిన పాఠశాలలో పునఃపరిశీలన చేస్తున్నామన్లి జిల్లా విద్యాశాఖ పరిశీలనాధికారి వాహెద్ తెలిపారు. బుధవారం ఆయన మండలపరిధిలోని డాన్ బాస్కో, జి. వెంకటాపూర్, బద్దారం, మల్కాపూర్, చీలపల్లి, మూసాపేట పాఠశాలల్లో యూనిఫైడ్ డిస్ట్రిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ (డైస్) ఫారాల పునఃపరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో తగిన వసతులు, సౌకర్యాలు, తదితర అంశాలపై రూపొందించిన నివేదిక యూడైస్ ఫారాలను తనిఖీ చేస్తున్నామన్నారు. డైస్‌లో గుణాంకాలు, విద్యార్థుల సంఖ్య, సబ్జెక్టు టీచర్ల సంఖ్య తదతర అంశాలతో కూడిన ఫాంలను ఇప్పటికే అందజేశామన్నారు. అన్ని పాఠశాలలకు సంబంధించిన వివరాలు జనవరి5 వతేదీలోగా జిల్లా విద్యాశాఖాధికారికి సమర్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణ, సంపత్‌రెడ్డి, సంగమేశ్వర్ ఉన్నారు.



డైస్ వివరాల నమోదు పరిశీలన చేస్తున్న రవీందర్‌రెడ్డి

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ చిన్మయి

హవేళిఘణపూర్: టీపీటీఎఫ్ 2018 డైరీని జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ చిన్మయి ఆవిష్కరించినట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాముని రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హీరాలాల్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, మురళి, ఎండి.మొహిజుద్దీన్, కార్యదర్శులు బాగయ్య, శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, ప్రభుత్వ ఉత్తర్వుల కమిటీ కన్వీనర్ నసీరుద్దీన్, పాపన్నపేట, హవేళిఘణపూర్ మండల బాధ్యులు నాగరాజు, కిషన్, శ్యామ్ పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

పెద్దశంకరంపేట: సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని జిల్లా జాగృతి అధ్యక్షురాలు కె.రాజేశ్వరీ అన్నారు. బుధవారం స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి పూలే వేడుకల్లో హాజరై మాట్లాడారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిపూలే పేరుప్రఖ్యాతలు తెచుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధాయ్యులు జనార్దన్, చక్రపాణి, రామకృష్ణాగౌడ్, సునిత, తదితరులు న్నారు.



సావిత్రి పూలే జయంతి నిర్వహిస్తున్న జిల్లా జాగృతి అధ్యక్షురాలు ,ఉపాధ్యాయులు

స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన పూలే

మెదక్ మున్సిపాలిటీ : స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలి మహిళ సావిత్రిబాయిపూలే అని వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి అన్నారు. బుధవారం సావిత్రిబాయి జయంతిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎన్నో సేవలందించారని పేర్కొన్నారు. మహిళ సాధికారత కోసం ఆమె ఎంతో కృషి చేశారని అన్నారు. ఆమె నింపిన స్ఫూ ర్తితో మహిళల్లో అక్షరాస్యతకు బీజం పడిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, జూఇయర్ లెక్చరర్ నర్సింహా, మ్యూజిక్ టీచర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ : చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ పద్మావతి

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

పెద్దశంకరంపేట: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘాల కృషి అభినందనీయమని ఎంపీపీ సంగమేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో టీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు విజయరామరాజు, తహసీల్దార్ పద్మా రావు, మండల పీఆర్టీయూ అధ్యక్షుడు రామచంద్ర చారి, బాధ్యులు రఘునాథరావు, రవీందర్, ప్రసన్న, సుజిత్, విఠల్ నాయక్, వెంకటేశం, పాండురంగం, ప్రకాశ్,తదితరులున్నారు.

పాఠశాల దత్తత తీసుకున్న వాసవీక్లబ్

మెదక్ మున్సిపాలిటీ : పట్టణంలోని అజంపుర వీధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుంటున్నామని, ఈ పాఠశాలకు కనీస వసతుల కల్పనకు కృషి చేస్తామని వాసవీక్లబ్ అధ్యక్షుడు రాధాకృష్ణ అన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు కూర్చొవడానికి చాపలు, చార్టులను పాఠశాలకు బహుకరించారు.

పోలీసు నిజాయితీ

నగదు పర్సు అప్పగింత

రామాయంపేట : పట్టణంలోని ఎస్‌బీహెచ్ ఏటీఎం ముందు గుర్తుతెలి యని వ్యక్తి పర్సు బుధవారం పడిపోయింది.ఏటీఎంలోకి డబ్బుల కోసం వెళ్లిన పోలీస్ స్టేషన్‌లో జీప్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కుతుబ్బుద్దీన్‌కు దొరి కింది.దీంతో అతను పర్సును పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ.నాగార్జునగౌ డ్‌కు అందజేశాడు.ఎస్‌ఐ పర్సు తెరిచి చూడగా అందులో నగదు రూ.13050 లతో బాటు ఇతర కాగితాలు ఉన్నట్లు బుధవారం విలేకరు లతో తెలిపారు.పర్సుతో పాటు నగదు పోగొట్టుకున్న వ్యక్తి తమ పూర్తి ఆధారాలతో రామాయంపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి డబ్బులను తీసుకెళ్లా లని ఎస్‌ఐ.నాగార్జునగౌడ్ కోరారు.పర్సును అందులో ఉన్న డబ్బును ఎస్ బీహెచ్ ఏటీఎం వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డుకు అప్పగించినట్లు తెలిపాడు. ఏదేమైనా డబ్బులను చూసి కక్కుర్తిపడే నేటి రోజుల్లో పోలీస్ స్టేషన్‌లో పనిచేసే డ్రైవర్ పర్సులో ఏమి ఉన్నాయో కూడా తెరచి చూడకుండా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ.నాగార్జునగౌడ్‌కు అందించడం పట్టణ ప్రజలతో బాటు తోటి కానిస్టేబుళ్లు అభినందించారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

స్వేరోస్ జిల్లా అధ్యక్షురాలు నామాలక్ష్మి



మాట్లాడుతున్న నామా లక్ష్మి

రామాయంపేట : ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసు కోవాలని స్వేరోస్ జిల్లా అధ్యక్షురాలు నామాలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం రామాయంపేటలో ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రి బాయి జయంతి నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సమావేశంలో మాట్లా డారు.ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి దేశంలోనే ఆదర్శ మూర్తిగా ఉన్నారా న్నారు.విద్యార్థులంతా ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు ఆమెనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సావిత్రి బాయి జయంతి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి బాలర్సయ్య, పాతూరి రాజు,మెట్టు గంగారాం,కవిత,దూడ యాదేశ్వర్ తదితరులు న్నారు.

రిమాండ్ అయిన వ్యక్తి కోసం బీదర్ పోలీసులు

చిలిపిచెడ్ : గతంలో కల్లు కేసులో బీదర్‌లో పట్టుబడిన వ్యక్తి ఎంతకు కోర్టుకు హాజరుకాకపోవడంతో అతని కోసం గౌతాపూర్ గ్రామానికి వచ్చా మని బీదర్ అబ్కారీ ఎస్‌ఐ దయానంద్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బద్యా తండాలోని కొందరు వ్యక్తులు చెరుకు కొట్టేందుకు బీదర్ వచ్చారు. కల్లు తీసుకవస్తుండగ ముడావత్ టొర్యా అబ్కారీ పోలీసులకు పట్టుకున్నారు. ఈ సంఘటన 2005వ సంవత్స రంలో జరిగిందన్నారు.అప్పటి నుంచి ఎన్ని సార్లు నోటీసులు పంపినా టొర్యా కోర్టుకు హాజరుకావడం లేదన్నారు.అతని కోసం రెండు సార్లు గ్రామానికి వచ్చిన అతని ఆచూకి దొరకలేదన్నారు.చివరగా గ్రామ సర్పంచ్ సుగుణమ్మ,అంజిరెడ్డి,గ్రామ కార్యదర్శి మహేందర్‌తో వివరాలు తెలిపి రాత పూర్వకంగా నోటీసులు ఇచ్చామన్నారు.కార్యక్రమంలో అబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఏర్పాటుపై సీఎంకు కృతజ్ఞతలు

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిలకు కృతజ్ఞతలని హోలియ దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు యాదగిరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సభ్యులుగా సుంకపాక దేవయ్య, విద్యాసాగర్, రాంబల్‌నాయక్, నీలా దేవి, నర్సింహులును నియమించడం హర్షణీయమని హోలియ దాసరి హక్కుల పోరాట సమితి నాయకులు రమేష్ , వెంకటేశం, జగన్, గోపి తెలిపారు.

హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

మెదక్, నమస్తే తెలంగాణ : తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు సారక్క హత్యకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా జాగృతి అధ్యక్షురాలు మల్లిక బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

పింఛన్ కోసం పడిగాపులు


- ఐదు గంటల పాటు నిరీక్షణ
- అలసిపోతున్న వృద్ధులు
- పంచాయతీలకే అప్పగించాలంటున్న పింఛన్‌దారులు

రామాయంపేట : వృద్ధులు పింఛన్ డబ్బుల కోసం ఇబ్బం దులు పడుతున్నారు.రామాయంపేట పట్టణంలోని పోస్టా ఫీసు, నిజాంపేట మండల కేంద్రంలోని మంజీరా బ్యాంకు ఎదుట పింఛన్ కోసం గంటల తరబడి వేచి ఉంటున్నారు. ఉదయం వచ్చిన వృద్ధులు మధ్యాహ్నం వరకు క్యూలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిజాంపేట మండల కేంద్రంలో ఉన్న ఏపీజీబీలో వృద్ధులు గంటల తరబడి పింఛన్ కోసం పడిగాపులు పడ్తున్నారు.ఐదు గంటలు దాటి నాపింఛన్ డబ్బులు అందడం లేదని కనీసం బ్యాంకు వద్ద తాగు నీరు కూడా లేవని వృద్ధులు విలేకరుల ముందు గోడు వెల్ల బోసుకున్నారు.అంతేగాకుండా రామాయంపేట పట్ట ణంలో ఉదయం పోస్టాఫీసును తెరవక ముందే వృద్ధులు కార్యాలయానికి ముందే బారులు తీరుతారు.వీరికి తోడు పట్టణానికి చెందిన బీడి కార్మికులు జీవన భృతి కోసం మహిళలు కూడా గంటల తర బడి వేచి చూడక తప్ప దు.ప్రభుత్వం సామాన్య ప్రజ లకు ఇబ్బందులు కల్గకుండా గత ంలో ఇచ్చిన మాదిరిగానే పంచా యతీ సిబ్బందికి అప్పగిస్తే తాము ఇలాంటి ఇబ్బందులు ఉండవ న్నారు. డబ్బుల కోసం క్యూలై న్‌లో నిలబడి అలసి పోతున్నా మని వృద్ధులు పేర్కొన్నా రు.కేంద్ర ప్రభు త్వం విధించిన ఆంక్షలు బాగానే ఉన్నా అది కేవలం మామూలు నిరుపేదల పైనే పడుతుందన్నారు.




నిజాంపేటలో పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు

పంచాయతీలోనే ఇవ్వండి-బాలయ్య ,నిజాంపేట



తమకు గతంలో సిబ్బంది బపంచాయతీలోనే పింఛ్ పైసలను ఇచ్చే వారు.కాని ఇప్పుడు రామాయంపేటలోని పోస్టుఫీస్‌లో ఇచ్చేసరికి తమకు ఇబ్బందులు తప్పడం లేదు.వృద్ధులమైన తాము ఫించన్ కోసం పొద్దంతా పడుకుంటా లేసుకుంటా డబ్బులను తీసుకుం టున్నాం.గతంలోనైతే నడవరాని ముసలోల్లకు సిబ్బంది ఇంటికే వచ్చి ఇచ్చేవారు.

కేసీఆర్ మాకు పెద్ద కొడుకు-లచ్చవ్వ రామాయంపేట



ముఖ్యమంత్రి కేసీఆర్ మాకు పెద్ద కొడుకు నాకు సాకేవారు ఉన్నా నేను ఎవ్వరి మీద ఆధారపడను.నాకు పెద్ద కొడుకు కేసీఆర్ ఉండగా నాకెందుకు తిప్పలు.ప్రతినెల ఫించన్ కోసం ఇంతదూరం రావాలంటేనే తిప్పల వుతుంది.ఇబ్బందులు అధికారులు తొలిగించాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

బయోఫర్టిలైజర్ పేరిట నకిలీ మందుల అమ్మకం

పాపన్నపేట : బయో ఫర్టిలైజర్ పేరుతో నకిలీ మందులు అమ్ముతున్నారంటూ సంబంధిత వ్యాపారు లను గ్రామస్తులు నిలదీసిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని మిన్‌పూర్‌లో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మండల పరిధిలోని మిన్‌పూర్‌కు కొంత మంది వ్యాపారులు విరాట్ బయో ఫర్టిలైజర్ పేరిట బస్తాలను అమ్ముతు న్నట్లు వారు తెలిపారు. అయితే ఇటీవల ఆ ఎరువులను నీళ్ళలో వేసి చూస్తే కరగలేదని రైతులు ఆరోపించారు. బుధవారం సంబంధిత ఫర్టిలైజర్ అమ్మడానికి కొంత మంది రాగా స్థానికులు వారిని పంచాయతీ కార్యాల యానికి తీసుకెళ్ళి నిలదీశారు. తాము ఎరువులను నీళ్లలో వేస్తే కరగడం లేదని ఆరోపించి వెంటనే పాపన్న పేట పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమా చారం ఇవ్వగా సంఘటనా స్థలానికి పాపన్నపేట ఏఎస్‌ఐ నర్సింహులు, వ్యవసాయ అధికారులు నెలవంక, ప్రశాం త్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని బ్యాగులను పరిశీలిం చారు. ఎరువులను అమ్మడానికి వ్యవసాయ శాఖ అధికా రుల అనుమతులు ఉండాలని బస్తాలపై ఎరువుల తయా రీకి సంబంధించిన తేదీ, తదితర విషయాలు స్పష్టంగా తెలుపకపోవడంతో వీటి షాంపిల్స్ సంబంధిత అధికారు లకు పంపనున్నట్లు ఇన్‌చార్జి ఏవో నెలవంక ఏఈవో



బస్తాను పరిశీలిస్తున్న ఏఎస్‌ఐ నర్సింహులు, వ్యవసాయ అధికారులు

ప్రశాంత్‌లు వెల్లడించారు. ఈ విషయమై వెంటనే విచా రణ జరిపించి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీటీసీ మంజుల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, టీఆర్‌ఎస్ నాయకుడు లింగారెడ్డి, రైతులు మల్లయ్య, పోలు, దేవ సుందరి, రాజు, కిషన్, మర్రి సురేందర్‌రెడ్డిలు సంబం ధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే 50 కిలోల బయో ఫర్టిలైజర్ బస్తా వెయ్యి రూపాయలకు, గుళికల బస్తా రూ.900లకు అమ్ముతున్నారని రైతులు వెల్లడిం చారు. కాగా వ్యాపారులు కొన్ని రోజులుగా మండల పరి ధిలోని వివిధ గ్రామాల్లో సైతం ఈ ఎరువులను అమ్ము తున్నట్లు వారు వెల్లడించారు.

సంపూర్ణ ఆరోగ్యం అందరి హక్కు

డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

నర్సాపూర్,నమస్తేతెలంగాణ : సంపూర్ణ ఆరోగ్యం అందరి హక్కని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయ లక్ష్మి అన్నారు. బుధవారం నర్సాపూర్ ఎంపీపీ సమా వేశ మందిరంలో వ్యాధుల సమగ్ర ఆరోగ్య పరీక్షలపై మండలంలోని సర్పంచ్‌లు,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఖర్చుకు వెనకాడ కుండా గ్రామాలలో 30 సంవత్సరాలు పైబడివారిలో బీపీ, షుగర్, నోటీ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ తదితర వ్యాధులను వైద్యసిబ్బంది ద్వారా గుర్తించి నిర్ధారణ కోసం రెడ్డిపల్లి పీహెచ్ సీలో వైద్యపరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి ఉచితంగా మందులను ప్రభు త్వమే సరఫరా చేస్తుందని తెలిపారు. గురువారం నుంచి జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభమౌ తుందని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఉదయం 7,8 గంటల మధ్యలో గ్రామంలో వైద్య బృందం శిబిరం నిర్వహిస్తారన్ని పరీక్షలు చేయించుకో వాలని చెప్పారు.కార్యక్రమానికి వచ్చిన స్థానిక సర్పంచ్ వెంకటరమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం మంచి కార్యక్రమం తీసుకున్నప్పటికి ప్రచారం పూర్తిస్థాయిలో చేస్తే కార్యక్రమం విజయవంతం అయ్యేదని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయ్‌కుమార్, క్లస్టర్ హెల్త్‌ఆఫీసర్ గోదావరి, ఎంపీహెచ్‌వో రాజయ్య, వైద్య సిబ్బంది చందు, సర్పంచు వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.



ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయండి

కొల్చారం: ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవరాజ్ డిమాండ్ చేశారు. కొల్చారం మండల విద్యాశాఖ కేంద్ర ఆవర ణలో ఆయుత ధర్మ దీక్షకు సంబంధించి పోస్టర్‌ను బుధవారం తహసీల్దార్ జి.రమేష్, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవ రాజ్ మాట్లాడుతూ జనవరి 7న గజ్వేల్ వేదికగా ఆయుత ధర్మ దీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద తరలిరావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశం, శ్రీకాంత్, సత్యనారాయణ, నారాయణరెడ్డి, నాగ రాజ్, బీమ్లానాయక్, చంద్రశేఖర్‌గౌడ్, అలేఖ్య, సత్యలక్ష్మి, శ్రీని వాస్, రాజిరెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



హవేళిఘణపూర్: మెదక్, హవేళిఘణపూర్ మండలాల పీఆ ర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను బుధవారం మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మెదక్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్ రావు, రామకృష్ణ, హవేళిఘణపూర్ మండల అధ్యక్ష, కార్యద ర్శులు సంతోష్‌కుమార్,=పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చిన్నశంకరంపేట: చిన్నశంకరంపేటలో టీఎస్‌యూటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తిరు పతి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో బాల, సూపరింటెండెంట్ లక్ష్మణమూర్తి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

చిన్నశంకరంపేట: నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగిం చుకోవాలని సర్పంచ్ కుమార్‌గౌడ్ సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలో సర్పంచ్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు.

వీరి వీరి.. గుమ్మడి పండు



'ఢిల్లీకి రాజైనా.. ఓ తల్లి కొడుకే..!' అన్నది ఎంత నిజమో.. మనిషి జీవితంలో బాల్యం రోజులు కడదాక గుర్తుంటాయనేది అంతే నిజం.. తాత, అవ్వలు చెప్పే నీతి కథలు.. అన్నం తినకుండా మారం చేస్తే.. 'చందమామ రావే..! జాబిల్లి రావే..!' అని చందమామను చూయిస్తూ అమ్మ గోరు ముద్దలు తినిపించడం ప్రతి ఒక్కరి జీవితంలో మరుపురాని మధురస్మృతులు.. ఇంటి సమీపంలో ఉండే పిల్లలతో కలిసి వీరి వీరి గుమ్మడి పండు.. దాడుగు మూతా దండాకోర్.. చెమ్మ చెక్క చారడేసి మొగ్గ.. నాలుగు స్తంభాల ఆట.. తొక్కుడు బిల్ల లాంటి అలనాటి ఆటలు ప్రతి ఒక్కరి మదిని తడుతూనే ఉంటాయి.. మారుతున్న కాలానికి అనుగుణంగా నేటితరం ఈ ఆటలను ఆడటం మానేసింది.. కారణాలు ఏవైనా, నేటి హైటెక్ యుగంలో అలనాటి ఆటలకు ఇప్పుడు కాలం చెల్లిపోయింది.. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో కంప్యూటర్లు, సెల్‌ఫోన్లలో వీడియో గేమ్స్ ఆడటంతోనే నేటి తరం కాలం గడుపుతోంది.. దీనికితోడు తల్లిదండ్రుల ఒత్తిళ్లతో నిత్యం పుస్తకాలతోనే కుస్తీ పడుతూ, భారంగా బాల్యాన్ని మోస్తున్నది.. ఇరుగు పొరుగు పిల్లలతో కాలక్షేపం చేసే వీలు కూడా లేనంతా బిజీగా మారిపోతున్నది.. ఇప్పటికైనా మేల్కొందాం.. పుస్తకాల్లో, ఇంటర్నెట్‌లో చూసుకొని గుర్తుకు తెచ్చుకునే అలనాటి ఆటలకు జీవం పోద్దాం.. మెదడుకు మేధస్సును పెంచే చిన్ననాటి ఆటలకు పూర్వవైభవం తీసుకొద్దాం..

– మెదక్ కల్చరల్

- తీపి గుర్తులుగా మిగిలిన చిన్ననాటి ఆటలు
- కనిపించని శారీరక, మేధస్సును పెంచే క్రీడలు
- గ్రామీణ క్రీడలతోపిల్లలకు శారీరక బలం
- సెల్ ఫోన్ ఆటలతోనే గడిచిపోతున్న బాల్యం
- వీడియో గేమ్‌లకే పరిమితమైన నేటి తరం
- పుస్తకాల్లో చూసి గుర్తుకు తెచ్చుకుంటున్న నాటి తరం

సంతోషం పంచే 'వంగుడు దూకుడు'



ఓ పిల్లాడు చేతులు కిందకి పెట్టి వంగుని ఉంటే మరొకరు మీది నుంచి దూకడం ఈ ఆట ప్రత్యేకం. మూడు దశాబ్దాల కిందటి వరకూ పిల్లలు బాగా ఆడిన ఆట ఇది. క్రమేపీ ఇది తన ఉనికిని కోల్పోయింది. అథ్లెటిక్స్ అంశాలు తెరపైకి రావడంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని అటువైపుగా మళ్లిస్తున్నారు. ప్రస్తుతం ఎంపికలు జరిపే క్రీడల్లో ఒకటైన హైజంప్ ఈ ఆటను పోలి ఉంటుంది.

పోటీని పెంచే 'కర్రా బిల్లా'



తెలంగాణ సంస్కృతికి తలమానికంగా ఈ ఆట విరాజిల్లింది. గిల్లిదండ అనే పేరు చెబితే మన పూర్వీకులు ఈ ఆట గురించి చెప్పడం ప్రారంభిస్తారు. సభ్యులందరూ రెండు జట్లుగా విడిపోయి ఆడతారు. ముందుగా అనుకున్న స్కోర్‌ను ఎవరు అందుకోగలిగితే ఆ జట్టు గెలిచినట్లు లెక్క. క్రికెట్ ఆటను పోలివుండే ఈ ఆట క్రికెట్‌కు బహుముఖ ఆదరణ లభించడంతో పూర్తిగా కనుమరుగైంది.

ఏకాగ్రతను పెంచే 'గోళీలాట'



తెలంగాణ జిల్లాల్లోనే కాక ప్రతిచోట ఎంతో ప్రాచుర్యం పొందిన ఆట గోళీలాట. సీసంతో తయారైన గోళీలతో రెండు రకాలుగా ఈ ఆటను ఆడుతుంటారు. నిర్ణీత దూరం నుంచి ఓ వృత్తంలో గోళీలను పోసి ఓ వ్యక్తి చెప్పిన గోళీనీ అదే వ్యక్తి చేతిలోని గోళీతో కొట్టాలి. సరిగ్గా ఆ గోళీని కొట్టి వృత్తం దాటించగలిగితే ఆ గోళీలన్నీ అతని సొంతమవుతాయి. మరో రకంగా చిన్న గుంతను తీసి ఆడతారు. పిల్లలు బాగా ఇష్టపడి ఆడే ఈ ఆటను పెద్దలు తొలి నుంచి వ్యతిరేకిస్తూనే వస్తున్నారు. ఈ ఆటను జూదంతో పోలుస్తూ జరిగిన ప్రచారం ఈ ఆటకు భవిష్యత్తు లేకుండా చేసింది.

వ్యాయామ క్రీడ 'తాడు'




ఈ ఆటను ఆడపిల్లలు ఎక్కువ ఇష్టంగా ఆడతారు. కాగా సంప్రదాయ ఆటగా పేరున్న తాడాట ఇప్పుడు వ్యాయామ అంశంలోకి చేరింది. యువతులు సరదాగా ఆడుకునే ఈ ఆట స్కిప్పింగ్ పేరుతో మనుగడ సాగిస్తోంది. పలు సందర్భాల్లో పాఠశాలల పిల్లలకు తాడాట పోటీలను నిర్వహిస్తుంటారు.

సంప్రదాయ క్రీడ 'తొక్కుడు బిళ్ల'



ఇది అచ్చంగా పల్లె క్రీడ. ప్రధానంగా తెలంగాణ జిల్లాల్లోని పల్లెల్లో సంప్రదాయ ఆటగా ఇది గతంలో ప్రాచుర్యం పొందింది. పల్లె పడుచులు తప్పనిసరిగా ఆడే ఆట ఇది. నేటి ఆధునీకరణ, మారుతున్న సంప్రదాయ రీతుల నేపథ్యంలో ఇది దాదాపుగా కనుమరుగైపోయింది. ఒంటరిగా, జట్లుగా ఆడేవారు ఈ క్రీడను ఎక్కువగా ఆడుతుంటారు.

ఉల్లాసాన్నిచ్చే 'చెమ్మ చెక్క'



సంప్రదాయ ఆటగా చెప్పుకునే చెమ్మచెక్క పూర్తిగా యువతులది. ఇద్దరు లేక ముగ్గురు కలిసి చేతులు కొట్టుకుంటూ, గుండ్రంగా తిరుగుతూ ఆడతారు. శుభకార్యాల్లో మహిళలు సరదాగా ఆడి అందరినీ అలరించేవారు. కానీ ఇప్పుడు ఇలా చేతులు కలిపే వారు కనిపించడంలేదు. పని ఒతిళ్లు, మారుతున్న సంప్రదాయ తీరుల క్రమంలో ఈ ఆటకు టైమ్ కేటాయించలేకపోతున్నారు.

ఉత్సాహం పంచే 'కళ్లకు గంతలు'



పది మంది సభ్యులుండే ఈ ఆటలో ఒకరి కళ్లకు దస్తీతో గంతలు కడతారు. మిగతా వారందరూ చుట్టూ చేరి గంతలు కట్టుకున్న వ్యక్తిని బాగా ఆట పట్టిస్తారు. ఎవరు గంతలు కట్టుకున్న వ్యక్తికి దొరుకుతారో వారు ఆడాల్సి ఉంటుంది. యువతులు ఎక్కువ ఇష్టపడే ఆట ఇది.



పోటీతత్వాన్ని పెంచే ఇసుకగూళ్లు

పిల్లలంతా చేరి ఇసుకలో ఆడుకునే ఆట ఇ సుక గూళ్లు. రెండు చేతులతో ఇసుకను పోగేసి గూడుగా రూపొందించడం ద్వారా సరదా పంచుకుంటారు. ఒకరిని మించి మరొకరు గూడును అందంగా తయారు చేయాలనే పోటీతత్వాన్ని పిల్లల్లో కనిపిస్తుంది. అయితే ఆధునిక ఆటల ధాటికి ఈ ఆట అడ్రస్ లేకుండా పోయింది.

పరుగులు పెట్టించే 'పిచ్చి బంతి'

ఉరుకులు, పరుగులు పెట్టించే ఆట పిచ్చిబంతి. బంతి చేతపట్టుకుని చుట్టూ మూగి ఉన్న వారిని ఉరికించి కొట్టడం ఈ ఆటలో ప్రత్యేకం. ఈ ఆట ఆడేవారందరూ తమ చేతికి బంతి ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ ఉంటారు. బంతి చేతికందగానే దగ్గరలో కనిపించిన వారిని బంతితో కొడతారు. రెండు దశాబ్దాల కిందటి వరకు మనుగడ సాధించిన ఈ ఆట ఇప్పుడు కనుమరుగైంది.

నవ్వులు కురిపించే 'కప్పి కప్పగంతులు'

అంతులేని మానసికోల్లాసాన్ని పంచే క్రీడల్లో ఇది ప్రధానమైంది. పరుగు పందెంలాగే వంద మీటర్ల దూరాన్ని ఈ క్రీడకు ఎంచుకుంటారు. ఇందులో పాల్గొనే వారు కింద కూర్చుని కప్పగా గెంతాల్సి ఉంటుంది. గుర్తించిన నిర్ణీత ప్రదేశాన్ని ఎవరైతే ముందుగా చేరుకుంటారో వారే విజేతలు. ఈ ఆట కేవలం 15 ఏండ్లలోపు పిల్లలు మాత్రమే ఆడే వీలుంది. పిల్లల్లో నవ్వులు కురిపించే ఈ ఆట ఇప్పుడు 'ఫ్రాగ్‌రేస్' అనే పేరుతో కాస్త మనుగడ సాగిస్తోంది.



ఉరుకులు పెట్టించే 'కోతికొమ్మచ్చి'

ఈ ఆటలో ఒకరిని దొంగగా ఎన్నుకుంటారు. మిగతా వారిలో ఒకరు కర్రను వృత్తాకారంగా గీసిన గీతలో నుంచి బయటకు విసురుతారు. ఆ కర్రను దొంగ తీసుకొచ్చి ఆదే వృత్తాకారంలో ఉంచుతాడు. ఆ తర్వాత ఆ దొంగ చెట్టుపైనున్న వారిని పట్టుకోవాలి. దొరికిన వారు దొంగగా తిరిగి ఆట ఆడాల్సి ఉంటుంది. దొంగ కళ్లుగప్పి ఎవరైనా గది గిరిలో దూకితే మాత్రం మళ్లీ దొంగగా ఆడాల్సి వుంటుంది. అయితే ఈ క్రీడపై ఎవరూ ఆసక్తి చూపడంలేదు.

ఆసక్తిని రేపే 'గద్దొచ్చె కోడిపిల్ల'

ఈ ఆటలో మొత్తం పది మంది ఉంటారు. ఇందులో ఒకరు గద్ద పాత్రను పోషిస్తారు. మిగతా తొమ్మిది మంది కూర్చుని ఉంటారు. అయితే కూర్చున్న వారిలో ఎవరు నించుంటే వారిని గద్దగా వ్యవహరించే వ్యక్తి వేటాడతాడు. పిల్లల్లో ఎంతో ఆసక్తిని రేపే ఈ ఆటను ఇప్పుడు ఎవరూ ఆడటం లేదు. కాగా ఇదే ఆట రూపాంతరం చెంది కొత్త పేరుతో మనుగడలో ఉందని మాత్రం చెప్పొచ్చు. ఇదే ఖోఖో గేమ్ కాకపోతే నిబంధనలు కాస్త మారాయంతే.



సంస్కృతిని చాటే 'బొమ్మల పెళ్లిళ్లు'

చిన్న పిల్లలు బొమ్మలను ఒక దగ్గరికి చేర్చి ఆడుకునే ఆట ఆట ఇది. అందరు చుట్టూ కూర్చుని బొమ్మలకు పెళ్లిళ్లు చేసి వేడుకను పంచుకుంటారు. ఆటాడే పిల్లలను చూసి పెద్దలు కూడా సంతోషపడతారు. సంప్రదాయ ఆటగా చెప్పుకునే ఈ ఆట పండుగ రోజుల్లో ఆడతారు. పాశ్చాత్య ఆటలకు అలవాటు పడిన పిల్లలు ఇప్పుడు ఈ ఆట ఆడే పరిస్థితుల్లో లేరు.

బలాన్ని నిరూపించే 'తాడులాగుడు'

ఈ ఆటలో యువకులంతా ఇరువైపులా సమానంగా చేరి తాడులాగడం ద్వారా బలాబలాలను నిరూపించుకుంటారు. మానసికోల్లాసాన్ని అమితంగా కలిగించే ఆటల్లో ఇది ముందు వరుసలో ఉంటుంది. కానీ 20 ఏళ్లుగా ఈ ఆట ప్రాధాన్యతను కోల్పోతూ వచ్చింది. ప్రస్తుతం టగ్ ఆఫ్ వార్ అనే పేరుతో ప్రాచుర్యంలో నిలవడం విశేషం. పోలీస్ క్రీడల్లో దీన్ని తప్పనిసరిగా ఆడతారు.

సంబురాన్ని నింపే 'గ్రీటింగ్స్'

చిన్న సైజులో ఉండే కార్డులతో ఈ ఆట ఆడతారు. రాజు, రాణి అనే కార్డుల ఆధారంగా గెలుపోటములు ఉంటాయి. ఎవరికి రాజు కార్డు వస్తే వారు గెలుస్తారు. గతంలో ఇంటిల్లిపాదీ చుట్టూ కూర్చుని గ్రీటింగ్స్ ఆడుకునేవారు. ఇప్పుడు ఈ ఆట ఆడే సమయమే దొరడంలేదు. కాగా స్పోర్ట్స్‌కార్డ్ పేరుతో ఈ కార్డులను ఇప్పటికీ విక్రయిస్తున్నారు.





ఓమనగుంటలు..

ఈ ఆట కూర్చొని ఆడేది. తెరుచుకొని, మూసుకునే విధంగా పెట్టే మాదిరిగా చెక్కపలకలతో తయారు చేసిన దీని లోపల ఒక వైపు ఏడు గుంతలు, మరో వైపు ఏడు గుంతలు ఉంటాయి. రెండు చెక్క పలకలపై కలిపి 14గవ్వలను గాని, చింత గింజలను గాని, కుంకుడు గింజలను గాని పోయాలి. దీన్ని మధ్యలో ఉంచుకొని ఇరువైపులా ఒక్కొక్కరు కూర్చోని ముందు ఒకరు తమ వైపున ఉన్న ఒక గుంటలోని కాయలను తీసి, ఆ గుంట నుంచి కుడి వైపునకు వరుసగా ఒక్కొక్క గుంటలో ఒక్కొక్క కాయను వేస్తూ 13 గుంటలను పూర్తి చేయాలి. ఇలా పూర్తి చేయగా తాను మొదట కాయలు తీసిన ఖాళీ గుంటకు తప్ప మిగితా గుంటలన్నింటిలో ఒక్కొక్క కాయ హెచ్చుగా పడుతుంది. అప్పుడు ఖాళీ గుంటలలోని కాయలను తమ గెలుపుగా తీసుకుంటారు. ఆ తర్వాత ఎదుటి వ్యక్తి ఇదే విధంగా ఆడుతారు. ఇలానే ఆడుతూ చివరకు 14 గుంతల్లో తక్కువ పడిన వారు ఓడినట్లు అర్థం. ఖాళీ గుంతల్లో కాయలు పడినప్పుడు అవి నాలుగు కాయలు కాగానే 'ఆవు' అని తీసుకుంటారు. ఇలా తీసుకొనని పక్షంలో అవి మురిగినట్లు లెక్క. ఇలా తీసుకోకపోతే ఎనిమిది కాయలు చేరిన తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆటను ముగ్గురు కలిసి ఆడితే అత్తా–కోడళ్ల ఆట అని అంటారు. ఈ విధానంలో గుంతల విభజనలో తేడా ఉంటుంది తప్ప ఆటలో తేడా ఉండదు.

అచ్చన గండ్లు..




ఈ ఆటను ప్రతి పల్లెలో ఆడపిల్లలు ఇంటి పట్టున కూర్చొని ఆడుకునే ఆట. ఇది పురాతన కాలంలో జాతీయ ఆటలలో ఒకటిగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఆటను ఐదు గచ్చకాయలతో ఎంత మందైనా ఆడొచ్చు. ఐదు గచ్చకాయలను చేతిలో పట్టుకొని అందులో ఒక కాయను మాత్రమే పైకి ఎగురవేసి ఆ కాయ మరల కిందికి వచ్చే వ్యవధిలో చేతిలోని నాలుగు కాయలు నేలపై విడిచి ఎ గురవేసిన కాయను పట్టుకొని ఆ కాయనే మరల ఎగురవేసి కింద ఉన్న కా యలను ఒక్కసారి నాలుగు కాయలను, రెండవ సారి మూడు కాయలను, మూడవ సారి రెండు కాయల చొప్పున రెండు సార్లు నాలుగు కాయలను ఒక్కొక్కమారు ఒక్కొక్కటి చొప్పున విడివిడిగా నాలుగు కాయలను చేతిలోకి జరుపుకొని పైకి ఎగురవేసిన కాయను అందుకుంటారు. నిర్ణీతమైన ఒక సం ఖ్యను నియమించుకొని ఆ సంఖ్య వరకు ముందు ఎవరు ఆడారో వారి గెలిచినట్లు నిర్ణయిస్తారు.

ఒకటి ఓ చెలియా... రెండు రేవన్నా... మూడు ముచ్చిలుకా... నాలుగు నందన్నా... ఐదు అరటిపండు... ఆరు జువ్వాదీ... ఏడు బేడీలు... ఎనిమిది ఎలుమందా... తొమ్మిది తోకుచ్చూ... పది పట్టెడా అనే పాటను పాడుతూ సంతోషంగా ఆ ఆటను ఆడుకుంటారు.



నేల-బండ..

బాల, బాలికలు ఎంతో సరదాగా ఆడుకునే ఆట ఇది. పిల్లలంతా జట్టుగా చేరి పంటలు చేసుకుంటారు. చివరగా మిగిలిన వారు దొంగగా పేరు పెడుతారు. ఆ జట్టు ఒక పిల్లవాడిని నాయకుని ఎన్నుకుంటారు. ఆ నాయకుడు దొంగ పే రు పెట్టిన వాడిని నేను కావాలా? బండ కావాలా ? అని అడుగుతాడు. ఇక్కడ నేల అంటే ఎత్తు తక్కువగా ఉంటే నేల, బండ అంటే ఎత్తుగా ఉండే అరుగు లేదా రాయి వంటిది. నాకు నేల కావాలి అని అంటే పిల్లలందరూ బండ మీదికి ఎక్కుతారు. నేలమీద ఎవరైతే ఉంటారో వారిని ఆ దొంగ పేరుతో ఉన్న పిల్లవాడు తాకుతాడు. అప్పుడు ఆ పిల్లవాడికి దొంగ పేరు పెడతారు. అప్పుడు నాయకుడు దొంగ పేరు పెట్టిన వాడిని చేతులు పైకి ఎత్తమని చెప్పి ఆకాశం వైపునకు చూస్తూ ఉండగా పిల్లలందరూ నేల మీది నుంచి ఎత్తు అరుగుల మీదికి దూకుతూ 'నీ నేల కరిగిపోయింది' అంటూ దొంగను ఆట పట్టిస్తారు. ఆ ప్రయత్నంలో నేలను తొక్కినప్పుడు ఎవర్ని అయితే పట్టుకుంటారో ఆ పట్టుపడ్డ వారిని దొంగగా పిలుస్తారు. ఆ ఆట చిన్నారుల్లో ఎంతో హుషారును తెప్పిస్తుంది.



ఒప్పుల కుప్ప..

ఈ ఆట తెలుగు బాలికల్లో ఎంతో ప్రసిద్ధిగాంచింది. దీనిని ఆడడానికి ఇద్దరు గాని, నలుగురు గాని బాలికలు ఉండాలి. ఇద్దరు ఆడేందుకు ఎంతో సులభంగా ఉంటుంది. ఇద్దరు బాలికలు ఎదురు ఎదురుగా నిలిచి ఒకరి చేతులు ఒకరు ఇంటూ గుర్తుగా పట్టుకొని ఈ కింది పాట పాడుకుంటూ చుట్టూ తిరుగుతారు.

ఒప్పుల కుప్ప – ఒయ్యారి భామ
మినప పప్పు – మెంతి పిండి
తాటి బెల్లం – తవ్వెడు నెయ్యి
గుప్పెడు తింటే – కులుకులాడి
గూట్లో రూపాయి – నీ మొగుడు సిపాయి

ఉప్పు బస్తా..



ఇద్దరు చొప్పున పిల్లలు ఒక గ్రూప్‌గా మొత్తం పది మంది ఐదు గ్రూపులుగా ఏర్పడి ఆ ఆట ఆడవచ్చు. సుమారు 50 అడుగుల దూరం గమ్యంగా పెట్టుకొని ఒక్కో గ్రూపులోని బాలుడు తన భాగస్వామిని భుజం మీద ఎక్కించుకోవాలి. స్టార్ట్ చెప్పగానే పరుగెత్తి అందరూ గమ్యం వైపు చేరాలి.

మరల గమ్యం నుం చి భుజాల మీద ఎక్కిన వారు దిగి అం తకు ముందు ఎక్కించుకున్న వారిని తన భుజాల మీదకు ఎక్కించుకొని మొ దట బయలుదేరిన స్థలం వద్దకు పరుగెత్తాలి. ముందు ఎవరు వస్తారో వారే విజేతగా నిలుస్తారు.



వీరి వీరి.. గుమ్మడి పండు

'ఢిల్లీకి రాజైనా.. ఓ తల్లి కొడుకే..!' అన్నది ఎంత నిజమో.. మనిషి జీవితంలో బాల్యం రోజులు కడదాక గుర్తుంటాయనేది అంతే నిజం.. తాత, అవ్వలు చెప్పే నీతి కథలు.. అన్నం తినకుండా మారం చేస్తే.. 'చందమామ రావే..! జాబిల్లి రావే..!' అని చందమామను చూయిస్తూ అమ్మ గోరు ముద్దలు తినిపించడం ప్రతి ఒక్కరి జీవితంలో మరుపురాని మధురస్మృతులు.. ఇంటి సమీపంలో ఉండే పిల్లలతో కలిసి వీరి వీరి గుమ్మడి పండు.. దాడుగు మూతా దండాకోర్.. చెమ్మ చెక్క చారడేసి మొగ్గ.. నాలుగు స్తంభాల ఆట.. తొక్కుడు బిల్ల లాంటి అలనాటి ఆటలు ప్రతి ఒక్కరి మదిని తడుతూనే ఉంటాయి.. మారుతున్న కాలానికి అనుగుణంగా నేటితరం ఈ ఆటలను ఆడటం మానేసింది.. కారణాలు ఏవైనా, నేటి హైటెక్ యుగంలో అలనాటి ఆటలకు ఇప్పుడు కాలం చెల్లిపోయింది.. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో కంప్యూటర్లు, సెల్‌ఫోన్లలో వీడియో గేమ్స్ ఆడటంతోనే నేటి తరం కాలం గడుపుతోంది.. దీనికితోడు తల్లిదండ్రుల ఒత్తిళ్లతో నిత్యం పుస్తకాలతోనే కుస్తీ పడుతూ, భారంగా బాల్యాన్ని మోస్తున్నది.. ఇరుగు పొరుగు పిల్లలతో కాలక్షేపం చేసే వీలు కూడా లేనంతా బిజీగా మారిపోతున్నది.. ఇప్పటికైనా మేల్కొందాం.. పుస్తకాల్లో, ఇంటర్నెట్‌లో చూసుకొని గుర్తుకు తెచ్చుకునే అలనాటి ఆటలకు జీవం పోద్దాం.. మెదడుకు మేధస్సును పెంచే చిన్ననాటి ఆటలకు పూర్వవైభవం తీసుకొద్దాం..

– మెదక్ కల్చరల్

- తీపి గుర్తులుగా మిగిలిన చిన్ననాటి ఆటలు
- కనిపించని శారీరక, మేధస్సును పెంచే క్రీడలు
- గ్రామీణ క్రీడలతోపిల్లలకు శారీరక బలం
- సెల్ ఫోన్ ఆటలతోనే గడిచిపోతున్న బాల్యం
- వీడియో గేమ్‌లకే పరిమితమైన నేటి తరం
- పుస్తకాల్లో చూసి గుర్తుకు తెచ్చుకుంటున్న నాటి తరం

సంతోషం పంచే 'వంగుడు దూకుడు'



ఓ పిల్లాడు చేతులు కిందకి పెట్టి వంగుని ఉంటే మరొకరు మీది నుంచి దూకడం ఈ ఆట ప్రత్యేకం. మూడు దశాబ్దాల కిందటి వరకూ పిల్లలు బాగా ఆడిన ఆట ఇది. క్రమేపీ ఇది తన ఉనికిని కోల్పోయింది. అథ్లెటిక్స్ అంశాలు తెరపైకి రావడంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని అటువైపుగా మళ్లిస్తున్నారు. ప్రస్తుతం ఎంపికలు జరిపే క్రీడల్లో ఒకటైన హైజంప్ ఈ ఆటను పోలి ఉంటుంది.

పోటీని పెంచే 'కర్రా బిల్లా'



తెలంగాణ సంస్కృతికి తలమానికంగా ఈ ఆట విరాజిల్లింది. గిల్లిదండ అనే పేరు చెబితే మన పూర్వీకులు ఈ ఆట గురించి చెప్పడం ప్రారంభిస్తారు. సభ్యులందరూ రెండు జట్లుగా విడిపోయి ఆడతారు. ముందుగా అనుకున్న స్కోర్‌ను ఎవరు అందుకోగలిగితే ఆ జట్టు గెలిచినట్లు లెక్క. క్రికెట్ ఆటను పోలివుండే ఈ ఆట క్రికెట్‌కు బహుముఖ ఆదరణ లభించడంతో పూర్తిగా కనుమరుగైంది.

ఏకాగ్రతను పెంచే 'గోళీలాట'



తెలంగాణ జిల్లాల్లోనే కాక ప్రతిచోట ఎంతో ప్రాచుర్యం పొందిన ఆట గోళీలాట. సీసంతో తయారైన గోళీలతో రెండు రకాలుగా ఈ ఆటను ఆడుతుంటారు. నిర్ణీత దూరం నుంచి ఓ వృత్తంలో గోళీలను పోసి ఓ వ్యక్తి చెప్పిన గోళీనీ అదే వ్యక్తి చేతిలోని గోళీతో కొట్టాలి. సరిగ్గా ఆ గోళీని కొట్టి వృత్తం దాటించగలిగితే ఆ గోళీలన్నీ అతని సొంతమవుతాయి. మరో రకంగా చిన్న గుంతను తీసి ఆడతారు. పిల్లలు బాగా ఇష్టపడి ఆడే ఈ ఆటను పెద్దలు తొలి నుంచి వ్యతిరేకిస్తూనే వస్తున్నారు. ఈ ఆటను జూదంతో పోలుస్తూ జరిగిన ప్రచారం ఈ ఆటకు భవిష్యత్తు లేకుండా చేసింది.

వ్యాయామ క్రీడ 'తాడు'




ఈ ఆటను ఆడపిల్లలు ఎక్కువ ఇష్టంగా ఆడతారు. కాగా సంప్రదాయ ఆటగా పేరున్న తాడాట ఇప్పుడు వ్యాయామ అంశంలోకి చేరింది. యువతులు సరదాగా ఆడుకునే ఈ ఆట స్కిప్పింగ్ పేరుతో మనుగడ సాగిస్తోంది. పలు సందర్భాల్లో పాఠశాలల పిల్లలకు తాడాట పోటీలను నిర్వహిస్తుంటారు.

సంప్రదాయ క్రీడ 'తొక్కుడు బిళ్ల'



ఇది అచ్చంగా పల్లె క్రీడ. ప్రధానంగా తెలంగాణ జిల్లాల్లోని పల్లెల్లో సంప్రదాయ ఆటగా ఇది గతంలో ప్రాచుర్యం పొందింది. పల్లె పడుచులు తప్పనిసరిగా ఆడే ఆట ఇది. నేటి ఆధునీకరణ, మారుతున్న సంప్రదాయ రీతుల నేపథ్యంలో ఇది దాదాపుగా కనుమరుగైపోయింది. ఒంటరిగా, జట్లుగా ఆడేవారు ఈ క్రీడను ఎక్కువగా ఆడుతుంటారు.

ఉల్లాసాన్నిచ్చే 'చెమ్మ చెక్క'



సంప్రదాయ ఆటగా చెప్పుకునే చెమ్మచెక్క పూర్తిగా యువతులది. ఇద్దరు లేక ముగ్గురు కలిసి చేతులు కొట్టుకుంటూ, గుండ్రంగా తిరుగుతూ ఆడతారు. శుభకార్యాల్లో మహిళలు సరదాగా ఆడి అందరినీ అలరించేవారు. కానీ ఇప్పుడు ఇలా చేతులు కలిపే వారు కనిపించడంలేదు. పని ఒతిళ్లు, మారుతున్న సంప్రదాయ తీరుల క్రమంలో ఈ ఆటకు టైమ్ కేటాయించలేకపోతున్నారు.

ఉత్సాహం పంచే 'కళ్లకు గంతలు'



పది మంది సభ్యులుండే ఈ ఆటలో ఒకరి కళ్లకు దస్తీతో గంతలు కడతారు. మిగతా వారందరూ చుట్టూ చేరి గంతలు కట్టుకున్న వ్యక్తిని బాగా ఆట పట్టిస్తారు. ఎవరు గంతలు కట్టుకున్న వ్యక్తికి దొరుకుతారో వారు ఆడాల్సి ఉంటుంది. యువతులు ఎక్కువ ఇష్టపడే ఆట ఇది.



పోటీతత్వాన్ని పెంచే ఇసుకగూళ్లు

పిల్లలంతా చేరి ఇసుకలో ఆడుకునే ఆట ఇసుక గూళ్లు. రెండు చేతులతో ఇసుకను పోగేసి గూడుగా రూపొందించడం ద్వారా సరదా పంచుకుంటారు. ఒకరిని మించి మరొకరు గూడును అందంగా తయారు చేయాలనే పోటీతత్వాన్ని పిల్లల్లో కనిపిస్తుంది. అయితే ఆధునిక ఆటల ధాటికి ఈ ఆట అడ్రస్ లేకుండా పోయింది.

పరుగులు పెట్టించే 'పిచ్చి బంతి'

ఉరుకులు, పరుగులు పెట్టించే ఆట పిచ్చిబంతి. బంతి చేతపట్టుకుని చుట్టూ మూగి ఉన్న వారిని ఉరికించి కొట్టడం ఈ ఆటలో ప్రత్యేకం. ఈ ఆట ఆడేవారందరూ తమ చేతికి బంతి ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ ఉంటారు. బంతి చేతికందగానే దగ్గరలో కనిపించిన వారిని బంతితో కొడతారు. రెండు దశాబ్దాల కిందటి వరకు మనుగడ సాధించిన ఈ ఆట ఇప్పుడు కనుమరుగైంది.

నవ్వులు కురిపించే 'కప్పి కప్పగంతులు'

అంతులేని మానసికోల్లాసాన్ని పంచే క్రీడల్లో ఇది ప్రధానమైంది. పరుగు పందెంలాగే వంద మీటర్ల దూరాన్ని ఈ క్రీడకు ఎంచుకుంటారు. ఇందులో పాల్గొనే వారు కింద కూర్చుని కప్పగా గెంతాల్సి ఉంటుంది. గుర్తించిన నిర్ణీత ప్రదేశాన్ని ఎవరైతే ముందుగా చేరుకుంటారో వారే విజేతలు. ఈ ఆట కేవలం 15 ఏండ్లలోపు పిల్లలు మాత్రమే ఆడే వీలుంది. పిల్లల్లో నవ్వులు కురిపించే ఈ ఆట ఇప్పుడు 'ఫ్రాగ్‌రేస్' అనే పేరుతో కాస్త మనుగడ సాగిస్తోంది.



ఉరుకులు పెట్టించే 'కోతికొమ్మచ్చి'

ఈ ఆటలో ఒకరిని దొంగగా ఎన్నుకుంటారు. మిగతా వారిలో ఒకరు కర్రను వృత్తాకారంగా గీసిన గీతలో నుంచి బయటకు విసురుతారు. ఆ కర్రను దొంగ తీసుకొచ్చి ఆదే వృత్తాకారంలో ఉంచుతాడు. ఆ తర్వాత ఆ దొంగ చెట్టుపైనున్న వారిని పట్టుకోవాలి. దొరికిన వారు దొంగగా తిరిగి ఆట ఆడాల్సి ఉంటుంది. దొంగ కళ్లుగప్పి ఎవరైనా గది గిరిలో దూకితే మాత్రం మళ్లీ దొంగగా ఆడాల్సి వుంటుంది. అయితే ఈ క్రీడపై ఎవరూ ఆసక్తి చూపడంలేదు.

ఆసక్తిని రేపే 'గద్దొచ్చె కోడిపిల్ల'

ఈ ఆటలో మొత్తం పది మంది ఉంటారు. ఇందులో ఒకరు గద్ద పాత్రను పోషిస్తారు. మిగతా తొమ్మిది మంది కూర్చుని ఉంటారు. అయితే కూర్చున్న వారిలో ఎవరు నించుంటే వారిని గద్దగా వ్యవహరించే వ్యక్తి వేటాడతాడు. పిల్లల్లో ఎంతో ఆసక్తిని రేపే ఈ ఆటను ఇప్పుడు ఎవరూ ఆడటం లేదు. కాగా ఇదే ఆట రూపాంతరం చెంది కొత్త పేరుతో మనుగడలో ఉందని మాత్రం చెప్పొచ్చు. ఇదే ఖోఖో గేమ్ కాకపోతే నిబంధనలు కాస్త మారాయంతే.

సంస్కృతిని చాటే 'బొమ్మల పెళ్లిళ్లు'

చిన్న పిల్లలు బొమ్మలను ఒక దగ్గరికి చేర్చి ఆడుకునే ఆట ఆట ఇది. అందరు చుట్టూ కూర్చుని బొమ్మలకు పెళ్లిళ్లు చేసి వేడుకను పంచుకుంటారు. ఆటాడే పిల్లలను చూసి పెద్దలు కూడా సంతోషపడతారు. సంప్రదాయ ఆటగా చెప్పుకునే ఈ ఆట పండుగ రోజుల్లో ఆడతారు. పాశ్చాత్య ఆటలకు అలవాటు పడిన పిల్లలు ఇప్పుడు ఈ ఆట ఆడే పరిస్థితుల్లో లేరు.



బలాన్ని నిరూపించే 'తాడులాగుడు'

ఈ ఆటలో యువకులంతా ఇరువైపులా సమానంగా చేరి తాడులాగడం ద్వారా బలాబలాలను నిరూపించుకుంటారు. మానసికోల్లాసాన్ని అమితంగా కలిగించే ఆటల్లో ఇది ముందు వరుసలో ఉంటుంది. కానీ 20 ఏళ్లుగా ఈ ఆట ప్రాధాన్యతను కోల్పోతూ వచ్చింది. ప్రస్తుతం టగ్ ఆఫ్ వార్ అనే పేరుతో ప్రాచుర్యంలో నిలవడం విశేషం. పోలీస్ క్రీడల్లో దీన్ని తప్పనిసరిగా ఆడతారు.

సంబురాన్ని నింపే 'గ్రీటింగ్స్'

చిన్న సైజులో ఉండే కార్డులతో ఈ ఆట ఆడతారు. రాజు, రాణి అనే కార్డుల ఆధారంగా గెలుపోటములు ఉంటాయి. ఎవరికి రాజు కార్డు వస్తే వారు గెలుస్తారు. గతంలో ఇంటిల్లిపాదీ చుట్టూ కూర్చుని గ్రీటింగ్స్ ఆడుకునేవారు. ఇప్పుడు ఈ ఆట ఆడే సమయమే దొరడంలేదు. కాగా స్పోర్ట్స్‌కార్డ్ పేరుతో ఈ కార్డులను ఇప్పటికీ విక్రయిస్తున్నారు.



ఓమనగుంటలు..



ఈ ఆట కూర్చొని ఆడేది. తెరుచుకొని, మూసుకునే విధంగా పెట్టే మాదిరిగా చెక్కపలకలతో తయారు చేసిన దీని లోపల ఒక వైపు ఏడు గుంతలు, మరో వైపు ఏడు గుంతలు ఉంటాయి. రెండు చెక్క పలకలపై కలిపి 14గవ్వలను గాని, చింత గింజలను గాని, కుంకుడు గింజలను గాని పోయాలి. దీన్ని మధ్యలో ఉంచుకొని ఇరువైపులా ఒక్కొక్కరు కూర్చొని ముందు ఒకరు తమ వైపున ఉన్న ఒక గుంటలోని కాయలను తీసి, ఆ గుంట నుంచి కుడి వైపునకు వరుసగా ఒక్కొక్క గుంటలో ఒక్కొక్క కాయను వేస్తూ 13 గుంటలను పూర్తి చేయాలి. ఇలా పూర్తి చేయగా తాను మొదట కాయలు తీసిన ఖాళీ గుంటకు తప్ప మిగితా గుంటలన్నింటిలో ఒక్కొక్క కాయ హెచ్చుగా పడుతుంది. అప్పుడు ఖాళీ గుంటలలోని కాయలను తమ గెలుపుగా తీసుకుంటారు. ఆ తర్వాత ఎదుటి వ్యక్తి ఇదే విధంగా ఆడుతారు. ఇలానే ఆడుతూ చివరకు 14 గుంతల్లో తక్కువ పడిన వారు ఓడినట్లు అర్థం. ఖాళీ గుంతల్లో కాయలు పడినప్పుడు అవి నాలుగు కాయలు కాగానే 'ఆవు' అని తీసుకుంటారు. ఇలా తీసుకొనని పక్షంలో అవి మురిగినట్లు లెక్క. ఇలా తీసుకోకపోతే ఎనిమిది కాయలు చేరిన తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆటను ముగ్గురు కలిసి ఆడితే అత్తా–కోడళ్ల ఆట అని అంటారు. ఈ విధానంలో గుంతల విభజనలో తేడా ఉంటుంది తప్ప ఆటలో తేడా ఉండదు.

అచ్చన గండ్లు..




ఈ ఆటను ప్రతి పల్లెలో ఆడపిల్లలు ఇంటి పట్టున కూర్చొని ఆడుకునే ఆట. ఇది పురాతన కాలంలో జాతీయ ఆటలలో ఒకటిగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఆటను ఐదు గచ్చకాయలతో ఎంత మందైనా ఆడొచ్చు. ఐదు గచ్చకాయలను చేతిలో పట్టుకొని అందులో ఒక కాయను మాత్రమే పైకి ఎగురవేసి ఆ కాయ మరల కిందికి వచ్చే వ్యవధిలో చేతిలోని నాలుగు కాయలు నేలపై విడిచి ఎ గురవేసిన కాయను పట్టుకొని ఆ కాయనే మరల ఎగురవేసి కింద ఉన్న కా యలను ఒక్కసారి నాలుగు కాయలను, రెండవ సారి మూడు కాయలను, మూడవ సారి రెండు కాయల చొప్పున రెండు సార్లు నాలుగు కాయలను ఒక్కొక్కమారు ఒక్కొక్కటి చొప్పున విడివిడిగా నాలుగు కాయలను చేతిలోకి జరుపుకొని పైకి ఎగురవేసిన కాయను అందుకుంటారు. నిర్ణీతమైన ఒక సం ఖ్యను నియమించుకొని ఆ సంఖ్య వరకు ముందు ఎవరు ఆడారో వారి గెలిచినట్లు నిర్ణయిస్తారు.

ఒకటి ఓ చెలియా... రెండు రేవన్నా... మూడు ముచ్చిలుకా... నాలుగు నందన్నా... ఐదు అరటిపండు... ఆరు జువ్వాదీ... ఏడు బేడీలు... ఎనిమిది ఎలుమందా... తొమ్మిది తోకుచ్చూ... పది పట్టెడా అనే పాటను పాడుతూ సంతోషంగా ఆ ఆటను ఆడుకుంటారు.



నేల-బండ..

బాల, బాలికలు ఎంతో సరదాగా ఆడుకునే ఆట ఇది. పిల్లలంతా జట్టుగా చేరి పంటలు చేసుకుంటారు. చివరగా మిగిలిన వారు దొంగగా పేరు పెడుతారు. ఆ జట్టు ఒక పిల్లవాడిని నాయకుని ఎన్నుకుంటారు. ఆ నాయకుడు దొంగ పే రు పెట్టిన వాడిని నేను కావాలా? బండ కావాలా ? అని అడుగుతాడు. ఇక్కడ నేల అంటే ఎత్తు తక్కువగా ఉంటే నేల, బండ అంటే ఎత్తుగా ఉండే అరుగు లేదా రాయి వంటిది. నాకు నేల కావాలి అని అంటే పిల్లలందరూ బండ మీదికి ఎక్కుతారు. నేలమీద ఎవరైతే ఉంటారో వారిని ఆ దొంగ పేరుతో ఉన్న పిల్లవాడు తాకుతాడు. అప్పుడు ఆ పిల్లవాడికి దొంగ పేరు పెడతారు. అప్పుడు నాయకుడు దొంగ పేరు పెట్టిన వాడిని చేతులు పైకి ఎత్తమని చెప్పి ఆకాశం వైపునకు చూస్తూ ఉండగా పిల్లలందరూ నేల మీది నుంచి ఎత్తు అరుగుల మీదికి దూకుతూ 'నీ నేల కరిగిపోయింది' అంటూ దొంగను ఆట పట్టిస్తారు. ఆ ప్రయత్నంలో నేలను తొక్కినప్పుడు ఎవర్ని అయితే పట్టుకుంటారో ఆ పట్టుపడ్డ వారిని దొంగగా పిలుస్తారు. ఆ ఆట చిన్నారుల్లో ఎంతో హుషారును తెప్పిస్తుంది.



ఒప్పుల కుప్ప..

ఈ ఆట తెలుగు బాలికల్లో ఎంతో ప్రసిద్ధిగాంచింది. దీనిని ఆడడానికి ఇద్దరు గాని, నలుగురు గాని బాలికలు ఉండాలి. ఇద్దరు ఆడేందుకు ఎంతో సులభంగా ఉంటుంది. ఇద్దరు బాలికలు ఎదురు ఎదురుగా నిలిచి ఒకరి చేతులు ఒకరు ఇంటూ గుర్తుగా పట్టుకొని ఈ కింది పాట పాడుకుంటూ చుట్టూ తిరుగుతారు.

ఒప్పుల కుప్ప – ఒయ్యారి భామ
మినప పప్పు – మెంతి పిండి
తాటి బెల్లం – తవ్వెడు నెయ్యి
గుప్పెడు తింటే – కులుకులాడి
గూట్లో రూపాయి – నీ మొగుడు సిపాయి

ఉప్పు బస్తా..



ఇద్దరు చొప్పున పిల్లలు ఒక గ్రూప్‌గా మొత్తం పది మంది ఐదు గ్రూపులుగా ఏర్పడి ఆ ఆట ఆడవచ్చు. సుమారు 50 అడుగుల దూరం గమ్యంగా పెట్టుకొని ఒక్కో గ్రూపులోని బాలుడు తన భాగస్వామిని భుజం మీద ఎక్కించుకోవాలి. స్టార్ట్ చెప్పగానే పరుగెత్తి అందరూ గమ్యం వైపు చేరాలి.

మరల గమ్యం నుం చి భుజాల మీద ఎక్కిన వారు దిగి అం తకు ముందు ఎక్కించుకున్న వారిని తన భుజాల మీదకు ఎక్కించుకొని మొ దట బయలుదేరిన స్థలం వద్దకు పరుగెత్తాలి. ముందు ఎవరు వస్తారో వారే విజేతగా నిలుస్తారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్

SVC దేవి - జనగాం

SVC రామకృష్ణ - షాద్‌నగర్

SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ -అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ
11.15, 2.15, 6.15, 9.15

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 2.15, 9.00PM

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00, 2.00, 6.00, 9.00

SV సినీపార్క్- పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

జగదాంబ - ఘట్‌కేసర్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శివరంజని - ఇస్నాపూర్
11.00, 2.00, 6.00, 9.00

జ్యోతి - ఐడిఎ బొల్లారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - అలియాబాద్
11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి

సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

నర్సాపూర్

ntnews.com ntmedak.com

చిట్కుల్ చెరువుకు మహర్దశ

- రూ.35 లక్షలతో 250 ఎకరాల ఆయకట్టుకు నీరు
- వరంగా మారిన మిషన్‌కాకతీయ

చిలిపిచెడ్: ఎన్నో యేండ్ల కింద నిర్మాణమైన చెరువులు గత పాలకుల నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీరందించాలని ఎంతో కృషి చేస్తున్నది. కులవృత్తులను ప్రోత్సహించి గ్రామాల్లో సామాజికంగా విప్లవాత్మక మార్పులను తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన ఈ మిషన్‌కాకతీయ పథకం గ్రామాల్లో సత్ఫలితాల్ని ఇస్తున్నది. ఈ పథకం కులవృత్తులకు ఊతంగా నిలుస్తూ ప్రజల జీవితాల్లో పలు మార్పులు తీసుకువచ్చింది. చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్‌లో పెద్ద చెరువుకు గత సంవత్సరం మూడో విడుతలో రూ.35 లక్షలు మంజూరయ్యాయి. దీంతో చెరువు కట్ట బలోపేతం చేశారు. అలాగే చెరువులో పూడిక తీయడంతో నీటినిల్వ సామర్థ్యం పెరుగుతున్నది. ఎన్నో యేండ్ల క్రితం తీసిన పంటకాల్వలు ఆనవాళ్లు లేకుండా తయారు కాగా, వాటిని గుర్తించి మిషన్ కాకతీయ నిధులతో పంట కాల్వలను సీసీతో నిర్మించారు. అలాగే చెరువులో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు ఆవరించి పంటలను నీటిని అందించలేకపోతున్నాయి. తూములకు గండ్లు బుంగలు ఏర్పడ్డాయి. అలుగులు కొట్టుకుపోయి ధ్వంసమై అధ్వానంగా ఉన్న వాటిని ఈ పథకం ద్వారా గుర్తించి పనులు చేపట్టి పూర్తిచేశారు. అలాగే పూడిక తీసిన మట్టిని రైతులు ట్రాక్టర్ల ద్వారా పంట పొలలకు తరలించారు. చెరువులో పూడిక తీయడం వల్ల చెరువులు లోతుగా ఏర్పడి, భూగర్భజలాలు వృద్ధి చెందాయి. గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాల అప్పుడు బతుకమ్మలు చెరువులో నిమజ్జనం చేయడం కోసం బతుకమ్మ ఘాట్ నిర్మించడంతో చెరువుకే అందమొచ్చింది. గ్రామాల్లో రైతులు ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



చిట్కుల్ పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఘాట్



చెరువు కట్ట



ట్రాక్టర్ల ద్వారా మట్టిని పొలాలకు తరలిస్తున్న రైతులు

దేవుడు సీఎం కేసీఆర్..



తెలంగాణ ప్రజల కష్టాలు తెలిసిన మహా మనిషి సీఎం కేసీఆర్. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన చెరువులకు భారీగా నిధులు మంజూరు చేయించి బాగు చేయిస్తున్నారు. దీంతో చెరువుల కింద ఉన్న పంటలు పండుతున్నాయి. రైతుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్. అలాగే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

- సుధాకర్, రైతు

కలెక్టర్‌కు ఎంపీపీ కృతజ్ఞతలు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఎంపీపీ

కౌడిపల్లి: ఉమ్మడి కౌడిపల్లి మండల అభివృద్ధిలో ప్రత్యేక కృషి చేపట్టిన కలెక్టర్ భారతిహోళికేరిని బుధవారం ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు కలెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌ను ఆమె కలిశారు. భుజురంపేట గ్రామాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపుతెచ్చిన ఘనత కలెక్టర్‌దేనని ఆమె అన్నారు.

సబ్సిడీపై గడ్డి విత్తనాల పంపిణీ



రైతులకు గడ్డి విత్తనాలు అందజేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్

కొల్చారం: పశుగ్రాసం కొరత నివారించేందుకు రైతులకు 75శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలను అందజేస్తున్నట్లు కొల్చారం వెటర్నరీ అసిస్టెంట్ పల్లవి తెలిపారు. కొల్చారం పశువైద్య కేంద్రానికి 1.5 మెట్రిక్ టన్నుల గడ్డి విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. అయిదు కిలోల గడ్డి విత్తనాలు సబ్సిడీపోను రూ.37.50లకు అందజేస్తున్నట్లు తెలిపారు. పశువులను పెంచే రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను తీసుకుని వచ్చే వేసవిలో పశుగ్రాసం కొరత నివారించుకోవచ్చని తెలిపారు.

మరుగుదొడ్లు వినియోగించుకోవాలి



ఆదాయ వ్యయాలు చదువుతున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్

కొల్చారం: వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని వరిగుంతం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. కొల్చారం మండల పరిధిలోని వరిగుంతంలో గ్రామ సభ సర్పంచ్ నీరుడి లక్ష్మయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పంచాయతీ ఆదాయ వ్యయాలను వెల్లడించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినవారికి రూ.48లక్షలు చెల్లించినట్లు తెలిపారు. అలాగే ఈజీఎస్ పథకం కింద రూ.29లక్షల విలువైన పనులు పూర్తయినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ 14వ ఫైనాన్స్ కింద రూ.11లక్షలతో సీసీ రోడ్లు, మురుగుకాల్వలు నిర్మాణం చేసినట్లు తెలిపారు. గ్రామసభలో వైస్‌ఎంపీపీ మేఘమాల, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ హరిచంద్, ఉపసర్పంచ్ విజయ్, సొసైటీ చైర్మన్ గుడాల నర్సింహులు, మాజీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బురదమయం



నర్సాపూర్‌రూరల్ : మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌కు సంబంధించిన పైప్‌ లైన్ లీకేజీతో పాఠశాల మైదానంలోకి నీళ్లు చేరి విద్యార్థులు నడవడానికి, ఆడుకోడానికి ఇబ్బందిగా మారిన ఆట స్థలం.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



చిలిపిచెడ్: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

చిలిపిచెడ్ : సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని చిలిపిచెడ్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు న్యాత శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిలిపిచెడ్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శేషాద్రి, మొగులయ్య, మల్లేశం, ఉపాధ్యాయులు మాల్లారెడ్డి, రుక్కిణి, సత్యవతి, ఉమామహేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని పెద్దచింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలె జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలె బాలికల విద్య కోసం విశేషంగా కృషి చేశారన్నారు. కుల, వర్ణ వ్యవస్థకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన యోధురాలని కొనియాడారు. భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు గడించారన్నారు. అందరం సావిత్రిబాయి పూలె బాటలో పయణించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపద్యాయులు గుండం మోహన్‌రెడ్డి, కౌడిపల్లి ప్రధానోపాధ్యాయులు దిలీప్, ఉపాధ్యాయులు శేఖర్, రామశేషు, శీలాబాయి, బెహుళ్ల, జయశారమ్మ, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్

ముగిసిన మల్లన్న జాతర

నర్సాపూర్‌రూరల్: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గల శివ పంచాయతన సహిత శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి జాతర ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. చివరిరోజు ఉత్సవాల్లో భాగంగా సుప్రభాత సేవ, దేవతాపూజ, హారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. రథం ఊరేగింపులో యువకులు, యువతులు ఆనందంతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు, ఆలయ నిర్మాణ దాత రాధామల్లేశ్‌గౌడ్, దేవాలయ ప్రధాన అర్చకుడు హరికృష్ణశర్మ, రాజపురోహితులు హరిప్రసాద్‌శర్మ, అర్చకులు ఒగ్గు బక్కయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



స్వచ్ఛతలో ముందు

- అక్కన్నపేటలో పాలకవర్గం ప్రతిజ్ఞ
- చల్మెడలో విద్యార్థుల శ్రమదానాలు
- డి.ధర్మారంలో చెత్తబుట్టల అందజేత
- రామాయంపేటలో పెద్ద ఎత్తున ర్యాలీ



అక్కన్నపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు(ఫైల్)

రామాయంపేట : రామాయంపేట, నిజాంపేట మండలాలలో పట్టణంతో పాటు మండలంలోని అక్కన్నపేట, డి.ధర్మారం, చల్మెడ, కాట్రియాల తదితర గ్రామాల్లో స్వచ్ఛతకు తీర్మానాలను చేపట్టారు. గత నెల రోజులుగా ఆయా గ్రామాల సర్పంచులు మండలస్థాయి సిబ్బంది ప్రతిరోజు గ్రామాల స్వచ్ఛతకు నడుం కడుతున్నారు. మండల పరిధిలోని అక్కన్నపేట, డి.ధర్మారం గ్రామాల్లో గ్రామ సర్పంచులు వెల్మల మహేశ్వరి సిద్దిరాముల, బాజ సిద్దిరాములు, నాగరాజుల నేతృత్వంలో గ్రామ సభలను ఏర్పాటు చేశారు. గ్రామ సభలో భాగంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు సహకరించాలన్నారు. గ్రామంలో ఉన్న వారందరూ తమ ఇంటి ముందు ఉన్న చెత్తాచెదారం అనేది ఏది కూడా ఉండకూడదన్నారు. వాటి వల్ల మన ఆరోగ్యాలు పాడవుతాయని ర్యాలీలను చేపట్టారు. గ్రామాల్లో చెత్తలేకుండా పటిష్టమైన చర్యలను ఎప్పటికప్పుడు చేపడ్తున్నారు. నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని యువత ఆధ్వర్యంలో గ్రామం అంతా శుద్ధిచేసి మురుగు కాల్వలను శుభ్రం చేశారు. అంతేగాకుండా గ్రామంలో యువత ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. డి.ధర్మారం గ్రామంలో సర్పంచ్ బాజ సిద్దిరాములు నేతృత్వంలో గ్రామంలోని ప్రతి ఒక్కరికి చెత్త బుట్టలను అందజేశారు. రామాయంపేట స్వచ్ఛత కోసం పాలకవర్గం సర్పంచ్ పాతూరి ప్రభావతి పట్టణంలో ర్యాలీలు నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడ్తున్నారు. ఉమ్మడి రామాయంపేట మండలంలోని ఇప్పటివరకు 80శాతం గ్రామాలలో గ్రామ ప్రజలు స్వచ్ఛతకు ముందుకు వచ్చి చెత్తలేకుండా తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

డి.ధర్మారంలో చెత్తబుట్టలను అందజేస్తున్న దృశ్యం





చల్మెడలో విద్యార్థుల శ్రమదానం



గ్రామసభలో తీర్మానం

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



కౌడిపల్లి: టీఎస్‌యూటీఎఫ్ 2018నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. బుధవారం కౌడిపల్లిలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ బీస కాంతపురుషోత్తం, సంఘం మండల అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షుడు మహిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కౌడిపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి, ఎంపీడీవో కరుణశీల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవోలు అంజిరెడ్డి, శ్యాంతో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నాచగిరిలో ముగిసిన అధ్యాయనోత్సవాలు

వర్గల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాచగిరిదేవాలయంలో బుధవారం కలశపూజతో అధ్యాయనోత్సవాలను ముగించారు. ప్రతీ సంవత్సరం ధనుర్మాసంలో శ్రీ వైష్ణవమూర్తికి నిర్వహించే అధ్యాయనోత్సవాలను ఉదయం స్వామివారి సన్నిధిలో ఆగమన శాస్త్రమునును అనుసరించి వేద పండితులు కృష్ణామాచార్యలు ,జగన్నాధాచార్యులు, జ్యోషి చంద్రకాంతశర్మ, నాగరాజుశర్మల ఆధ్వర్యంలో ఐదు కలశాలలో సుగంధ ద్రవ్యాలను పోసి ఆ తర్వాత స్వామివారి సేవకులయిన ఆళ్వారులకు (స్నపన తిరువంజ్జనం)పంచామృతాభిషేకం చేశారు. కాగా ఈ నెల 13 న స్థానిక ఈరబాయమ్మ తోటలో గోదాదేవి, రంగనాయక ల కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి తెలిపారు.

పాఠశాలల పరిశీలన



రేగోడ్: మండలంలోని రేగోడ్ మోడల్ ఉన్నత పాఠశాల, ప్యారారం ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పరిశీలకుడు రవీందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఆయన పర్యవేక్షణలో భాగంగా విద్యార్థుల బ్యాగ్‌ల బరువులను తూకం వేశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను తనిఖీ చేసి విద్యార్థులకు అందజేస్తున్న ఆహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో రాస్తున్న పాఠ్యాంశాల విధానాలను పరీక్షించారు. పరీక్షల ఫలితాలు, పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్‌కుమార్, సీఆర్‌పీ సంతోశ్‌కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మంజరి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, శాంతిబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూప్రాన్

ntnews.com ntmedak.com

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్ – 9985099418
2. రామాయంపేట – 9440020503
3. చేగుంట – 7730058500
4. వెల్దుర్తి – 9908558556
5. రామాయంపేటరూరల్ –9440952406
6. మనోహరాబాద్ –9010734002

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

తూప్రాన్, నమస్తే తెలంగాణ: దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు తూప్రాన్‌లో ఘనంగా జరిగాయి. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా మహిళా ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహించి ఆదర్శ మహిళగా నిలిచారన్నారు. జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, టీఆర్ఎస్ నాయకులు ఉపేందర్, చంద్రం, వెంకటేశ్ పాల్గొన్నారు.

రామాయంపేట: రామాయంపేటలో బుధవారం మెదక్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం నేతృత్వంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బీసీ మహిళా ఉపాధ్యాయులనుఎంపిక చేసి సావిత్రిబాయి పూలే అవార్డును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చాకలి వెంకటి, సార్గు లక్ష్మణ్, హరిప్రసాద్, రొయ్యల కవిత, సార్గు శ్రీనివాస్, నామ లక్ష్మి, అజయ్, విజయ్ తదితరులు ఉన్నారు.

చేగుంట: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మక్కరాజ్‌పేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సావిత్రిబాయి పూలె ఉపాధ్యాయురాలిగా సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చల్లా లక్ష్మణ్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణ, ప్రభాకర్, శ్రీధర్, సలీం, వెంకట్‌రెడ్డి, లతీఫా, వీణ తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేట: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీసీ నాయకులు

చేగుంట ఏపీఎంకు అవార్డు

చేగుంట ఏపీఎం లక్ష్మీనర్సమ్మ సావిత్రిబాయి పూలే అవార్డు పొందారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా హన్మకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీనర్సమ్మను సన్మానించారు. మహిళా సంఘాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు ఆమెకు సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు సావిత్రిబాయి పూలే అవార్డును అందజేశారు. ఘనంగా సత్కరించారు.



చేగుంట: నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



చేగుంట: అవార్డు అందుకుంటున్న లక్ష్మీనర్సమ్మ

టీఆర్ఎస్‌లో కార్యకర్తలకు ప్రోత్సాహం

తూప్రాన్, నమస్తే తెలంగాణ: టీఆర్ఎస్‌లో కార్యకర్తలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూ రాజకీయంగా ప్రోత్సహిస్తున్నారని నాచారంగుట్ట ఆలయ కమిటీ డైరెక్టర్ మామిడి వెంకటేశ్ అన్నారు. తూప్రాన్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేటకు చెందిన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు కేటాయిస్తూ మరింత ఉత్సాహం నింపుతున్నారని పేర్కొన్నారు. దళిత నాయకులకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్న పార్టీ పెద్దలు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఎర్రోల్ల శ్రీనివాస్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు సామల అశోక్, మన్నె శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సత్తి లింగం తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న తహసీల్దార్ కృష్ణవేణి

చేగుంట: ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి తహసీల్దార్ కె.కృష్ణవేణి చెక్కును అందజేశారు. నార్సింగికి చెందిన యాదగిరి నివాస ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.4500 చెక్కును యాదగిరికి అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో కిషన్ తదితరులు ఉన్నారు.

శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

చేగుంట: ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి, మైలారం రాంచంద్రం, కొల్పుల స్వామి పేర్కొన్నారు. బుధవారం చేగుంటలో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 6, 7 తేదీల్లో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరిగే శిక్షణ తరగతులకు రాష్ట్ర, జిల్లా, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు డప్పు బాల్‌నర్సయ్య,వెంకటి,రాములు,నర్సింహులు తదితరులున్నారు.

కుల సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట

రామాయంపేట: ప్రభుత్వం కుల సంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కోనాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మాధవరెడ్డిగారి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామాయంపేటకు విచ్చేసిన ఆయన వంజరి కుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం అణగారిన వర్గాలను ఆదరిస్తుందన్నారు. వంజరులను బీసీ డీ గ్రూపు నుంచి ఎస్టీల్లో చేర్చడం కోసం తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. పార్లమెంట్‌లో ఈ విషయం లేవనెత్తేలా ఎంపీలతో చర్చిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. బంగారు తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, జడ్పీటీసీ బిజ్జ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ పల్లె జితేందర్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, పట్టణ సర్పంచ్ పాతూరి ప్రభావతి, వంజరి సంఘం ఉమ్మడి మండలాధ్యక్షుడు యెదుగని వెంకటేశం, నవాత్ సురేశ్, నవాత్ కిరణ్, సాంగని సుధాకర్, రాధాకిషన్, పట్టణాధ్యక్షుడు పటేరి రాము, సాంగని శ్రీనివాస్, ప్రభాకర్, మల్లేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి

మనిషి ఆరోగ్యానికి యోగా అవసరం



యోగా చేస్తున్న పట్టణ వాసులు

రామాయంపేట: ప్రతి మనిషి ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని రామాయంపేట యోగా మాస్టర్ మద్దెల భరత్ పేర్కొన్నారు. బుధవారం రామాయంపేటలోని మంజీరా విద్యాలయంలో పట్టణ వాసులకు యోగాపై పలు సూచనలు, సలహాలిచ్చారు. ప్రతిరోజూ ఉదయం పూట ప్రతి ఒక్కరూ కనీసం 10 యోగాసనాలను చేయాలన్నారు. యోగాతో ఆరోగ్యాలు బాగుండడమే కాకుండా రోజంతా సంతోషంగా ఉంటారన్నారు. నేటి ఆధునిక యుగంలో రోగం లేకుండా ఎవరూ ఉండరని, ప్రతి మనిషికి ఏదో ఒక రకమైన వ్యాధి ఉంటుందన్నారు. అలాంటి వ్యాధుల నివారణకు కచ్చితంగా రోజులో అరగంట పాటు యోగా చేయాలని పేర్కొన్నారు. మంజీరా విద్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 7 గంటల వరకు యోగా నేర్పిస్తున్నట్లు తెలిపారు.

నేడు గువలేగిలో..
ఉచిత కంటి వైద్య శిబిరం

చేగుంట: నేడు గువలేగిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జోగు కిష్టయ్య బుధవారం పేర్కొన్నారు. చేగుంట కృష్ణవేణి టాలెంట్ పాఠశాల ఆధ్వర్యంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి దవాఖాన రోటరీ క్లబ్ మేడ్చల్ వారి సహకారంతో గువలేగిలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందజేస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిష్టయ్య కోరారు.

ఎరువుల దుకాణం తనిఖీ



ఎరువుల విక్రయాలను పరిశీలిస్తున్న ఏవో చైతన్య

చేగుంట: ఆన్‌లైన్ ద్వారా ఎరువుల విక్రయంతో నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టవచ్చని చేగుంట మండల వ్యవసాయ అధికారి చైతన్య పేర్కొన్నారు. బుధవారం బోనాల్‌లోని ఓ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఆన్‌లైన్ ద్వారా ఎరువులు, విత్తనాల అమ్మకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నకిలీలను అరికట్టేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ పద్ధతిని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి రైతు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రశీదులను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మాధవి, ప్రవీణ్ ఉన్నారు.

సేంద్రియ ఎరువులు వినియోగించాలి



పాల్గొన్న రైతులు, పరిశ్రమ యాజమాన్యం

మనోహరాబాద్: రైతులు సేంద్రియ ఎరువులపై దృష్టిసారించి అధిక దిగుబడులు సాధించాలని శ్రీరామ ఆగ్రో టెక్ పరిశ్రమ నిర్వాహకులు అన్నారు. కాళ్లకల్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులను తగ్గించి పాత పద్ధతిన సేంద్రియ ఎరువుల ద్వారా పంట సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఎండీ సునీల్‌యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లింగారెడ్డిపేటలో గ్రామసభ



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

మనోహరాబాద్: లింగారెడ్డిపేటలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీసీ రోడ్లు, మిషన్ భగీరథ, వీధి దీపాలు, ఉపాధి హామీ పనులపై తీర్మానం చేశారు. అనంతరం పలు సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ లక్ష్మీరాజలింగం, వార్డు సభ్యుడు విఠల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిషన్‌కాకతీయ 4లో..

1600 చెరువులు

- రూ. 985కోట్లతో అభివృద్ధి పనులు
- జిల్లాలో రూ. 469 కోట్లతో 1,869 చెరువులు పూర్తి
- 4ఫేజ్‌లో 250చెరువుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం
- ఇరిగేషన్ శాఖ ఉమ్మడి జిల్లా ఎస్ఈ పద్మారావు

గజ్వేల్‌రూరల్: మిషన్ కాకతీయ 3ఫేజ్‌లలో 4,674చెరువులు, కుంటలను రూ.985కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఈ పద్మారావు అన్నారు. గజ్వేల్ ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధుల ద్వారా ఆయా గ్రామాల్లో చెరవుల, కుంటల అభివృద్ధికి చేపట్టాల్సిన పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మొదటి ఫేజ్ మిషన్ కాకతీయలో 1,700ల చెరువులు, కుంటలను రూ.365కోట్లతో అన్ని చెరువుల పనులను పూర్తి చేశామన్నారు. 2వ ఫేజ్‌లో 1,694చెరువుల పనులను రూ.435కోట్లతో నిర్వహిస్తుండగా వాటిలో 75శాతం చెరువులు పూర్తిస్థాయిలో పనులు జరిగాయని, మిగతా 25శాతం చెరువులు మార్చికల్లా పూర్తి చేస్తామన్నారు. అలాగే 3ఫేజ్‌లో 1,280చెరువుల పనులను రూ.185కోట్లతో చేపట్టగా 50శాతం పూర్తయ్యాయని, మిగిలిన 50శాతం చెరువుల పనులను కూడా మార్చికల్లా పూర్తి చేస్తామన్నారు. 4వఫేజ్ మిషన్ కాకతీయకు ఉమ్మడి జిల్లాలో మరో 1,600ల చెరువులను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేయడంతో పాటు వాటిలో 373 కోట్ల పనులకు టెండరు ప్రక్రియ జరుగుతుందని, మిగతా పనులకు కూడా జనవరి నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఎస్ఈ పద్మారావు అన్నారు.

సిద్దిపేట జిల్లాలో రూ. 469 కోట్లతో 1,869 చెరువులు పూర్తి

మిషన్ కాకతీయ పథకంలో 1,2,3ఫేజ్‌లలో సిద్దిపేట జిల్లాలో రూ. 469 కోట్లతో 1,869 చెరువులు, కుంటల పనులను పూర్తి చేశామని ఎస్ఈ తెలిపారు. జిల్లాలో చెరువుల, కుంటల పనులను ఇరిగేషన్ శాఖ వేగంగా పూర్తి చేస్తున్నదన్నారు. కాగా మిషన్ కాకతీయ 4వ ఫేజ్‌లో కూడా 250చెరువుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటితో పాటు గతంలో అసంపూర్తిగా ఉన్న చెరువుల పనులకు కూడా నిధులు కేటాయించి పనుల పూర్తికి మంత్రి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

4ఫేజ్‌తో గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం చెరువులను పూర్తి చేస్తాం..

సీఎం కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్‌లో 4వ ఫేజ్ మిషన్ కాకతీయతో అన్ని చెరువుల అభివృద్ధి పనులు పూర్తవుతాయని ఇరిగేషన్ ఎస్ఈ పద్మారావు అన్నారు. సీఎం కేసీఆర్ ఈ మేరకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన విలేకరులతో వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం 725 చెరువులు, కుంటలు ఉండగా 3ఫేజ్‌లలో 660 చెరువుల పనులు పూర్తి చేశామని, 4ఫేజ్‌లో ప్రస్తుతం రూ.12కోట్లతో 45చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు పూర్తి కాగా, మరో 20 చెరువుల అభివృద్ధికి త్వరలో ప్రతిపాదనలు పూర్తి చేయాలని ఇంజినీర్లకు ఆదేశాలిచ్చామన్నారు. కొన్ని చెరువుల శిఖం భూముల్లో పట్టా భూములున్నందున పనుల చేపట్టే సందర్భంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చట్ట సవరణలు చేసేవిధంగా చర్చిస్తామన్నారు. గజ్వేల్ పాండవుల చెరువును మినీ ట్యాంక్‌బండ్ చేయడానికి ఇప్పటికే రూ.6కోట్లకు పైగా ఖర్చు చేశామని, మరో రూ.1.80కోట్లతో అదనపు హంగులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఫీడర్ చానల్ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఈఈ శ్రీనివాస్, డీఈఈ పవన్‌కుమార్, ఏఈ గురుప్రసాద్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



గజ్వేల్‌రూరల్: చెరువుల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ పద్మారావు

గజ్వేల్‌లో 4వ ఫేజ్ కింద 45 చెరువులు

గజ్వేల్, నమస్తే తెలంగాణ: గజ్వేల్‌లో మిషన్‌కాకతీయపై ఎస్ఈ పద్మారావు సమీక్ష అనంతరం ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో 4వ ఫేజ్ కింద 45పనులకు రూ.12కోట్ల వ్యయంతో ఎస్టిమేట్‌లు పంపడం జరిగిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ పనుల్లో మరిన్ని అవసరాల కోసం మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాల ప్రతినిధులు, రైతులు, స్థానికులతో సమావేశాలు వేర్వేరుగా నిర్వహించామని గురు, శుక్రవారాల్లో కూడా మిగతా నాలుగు మండలాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఆయా గ్రామాల చెరువులకు, కుంటలకు అదనంగా కావాల్సిన అభివృద్ధి పనుల విజ్ఞప్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులను, పనుల వివరాలను పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మట్టి తీయడం, ఫీడర్‌చానళ్ల తవ్వకం, బతుకమ్మ మెట్లు అవసరం, కట్టల ఎత్తు పెంచడం తదితర పనుల గురించి అదనపు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో గజ్వేల్ ఈఈ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ ఈఈ పవన్‌లు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన ఎర్రోళ్ల శ్రీనివాస్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నేతగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా అంకితభావంతో పార్టీ బలోపేతానికి కృషి చేసినందున ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి దక్కిందన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

మహిళా సంఘాల సభ్యులకు స్మార్ట్‌ఫోన్లు

స్త్రీనిధి ఏజీఎం అనంత కిషోర్...

తూప్రాన్,నమస్తేతెలంగాణ : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని మెదక్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల స్త్రీనిధి ఏజీఎం అనంత కిషోర్ అన్నారు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు మహిళలకు స్మార్ట్ ఫోన్లు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తూప్రాన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా రుణాలపై వడ్డీరేటు గతంలో 13.5 శాతం ఉండేదని ప్రస్తుతం ఒక శాతం తగ్గించి 12.5 శాతంతో రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్న ఓ వరం లాంటిదని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.61 కోట్లను మహిళలకు రుణాలుగా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని ఇప్పటికే రూ.36 కోట్లను పంపిణీ చేయగా మిగిలిన రూ.25 కోట్లను మరో రెండు నెలలున్న ఈఆర్థిక సంవత్సరంలోనే పంపిణీ చేయనున్నామన్నారు. జిల్లాలో మొత్తం 3330 సంఘాలుండగా 13464 మంది సభ్యులున్నారని చెప్పారు. ఇంతకు ముందు ఒక్కో సంఘానికి 2



లక్షల రూపాయల లోన్ మత్రమే ఇచ్చేవారమని ఇప్పుడు సవరణలు చేసి రూ.3 లక్షలను లోన్‌గా ఇస్తున్నామని చెప్పారు. నర్సంపల్లి, పర్కిబండ, పోతారం గ్రామలు రుణాల చెల్లింపుల్లో చివరి దశలో ఉన్నాయని అన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న వారి పిల్లలు వచ్చే పదో తరగతి పరీక్షలు పూర్తైన తర్వాత వెలువడే ఫలితాల్లో మండల టాపర్‌లుగా నిలిచి అర్హులైన ఇద్దరు విద్యార్థులకు ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలకు గాను 5 వేల రూపాయలను స్కాలర్‌షిప్‌గా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

రైతుల త్యాగాలు మరువలేనివి

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : జిల్లాలో ప్రాజెక్టులు, కాల్వల కోసం భూములిచ్చిన రైతన్నల త్యాగాలు మరువలేనివని, కాల్వల నిర్మాణానికి భూములిచ్చి సహకరించిన వారందరికీ తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో బెజ్జంకి మండలం గుండారం, కల్లెపల్లి, వడ్లూరు, బేగంపేట గ్రామాల్లో కాల్వల కింద భూములు కోల్పోతున్న రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతగిరి రిజర్వాయర్ నిర్మాణంలో 10 ప్యాకేజీ కెనాల్ డి-7 డిస్టిబ్యూటరీ కాల్వ కోసం బెజ్జంకి మండలం గుండారం గ్రామంలో 46 ఎకరాల మేర భూసేకరణ చేయాల్సి ఉంది. ఈ భూసేకరణతో కాల్వల ద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని కలెక్టర్ రైతులకు వివరించారు. ఈ విషయమై గుండారం గ్రామానికి చెందిన 40 మంది రైతులు, వడ్లూరు, బేగంపేట, కల్లెపల్లి గ్రామాల భూనిర్వాసితులను భూములు ఇచ్చేందుకు కలెక్టర్ వారిని ఒప్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులకు భూసేకరణ చట్టానికి లోబడే పరిహారాన్ని అందిస్తున్నామన్నారు. జిల్లాలో 400 గ్రామాలకు గానూ 270 గ్రామాల్లో భూసేకరణ చేస్తున్నామని, ఇప్పటి దాకా 40 వేల ఎకరాల భూమి సేకరించామని, ఇంకా 10,530 భూమిని సేకరించాల్సి ఉందని వివరించారు. ఇందుకు రైతులు సహకరించాలని, అందరికీ ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి

నేనూ రైతు బిడ్డనే.. మీ అంగీకారంతోనే భూసేకరణ

నేనూ రైతు బిడ్డనేనని.. మీ ఆవేదన, మీ బాధ నాకు తెలుసు.. మిమ్మల్ని ఒప్పించి, మెప్పించి మీ వద్ద నుంచి ఇష్టపూర్వకంగానే భూమి సేకరించాల్సిన బాధ్యత నాపై ఉందని కలెక్టర్ చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం జలాశయాలు నిర్మిస్తున్నదని, ఇందుకోసం మిమ్మల్ని ఒప్పించి చేస్తేనే నాకు సంతోషంగా ఉంటుందని, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి రైతులకు చెప్పారు. మీరు చేస్తున్న త్యాగం వల్ల మీ గ్రామాల్లో అనేక మందికి లాభం చేకూరనుందని, మీ గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయి తోడ్పాటునందిస్తానని, వారం రోజుల్లో నష్టపరిహారం చెక్కులను అందజేస్తామని రైతులకు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో జేసీ పద్మాకర్, బెజ్జంకి తహసీల్దార్ శ్రీనివాస్, కల్లెపల్లి, గుండారం, బేగంపేట గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

నాగ్సాన్‌పల్లి హనుమాన్ ఆలయంలో పూజలు

కౌడిపల్లి: కౌడిపల్లి మండలం నాగ్సాన్‌పల్లి గ్రామంలో నూతనంగా శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆంజనేయస్వామిని ప్రతిష్ఠమహోత్సవాన్ని ముగించుకుని 41రోజులు గడుస్తున్న సందర్భంలో ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక హోమంతో పాటు స్వామి వారికి చంద్రాళంకారణ తదితర ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అల్మాయిపేట ఎల్లం, విఠల్, శ్రీను, పాండరి, నర్సింహులు, భిక్షపతితో పాటు మండల వైస్ ఎంపీపీ సున్నం సతీశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాలేరు శివాంజనేయులు, శామి



ర్పేట ఎంపీటీసీ మల్లంపేట నర్సింగ్‌రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి
- పలు శాఖల అధికారులతో సమీక్ష
- ఆర్అండ్‌బీ పనుల జాప్యంపై ఆగ్రహం

మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మెదక్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ పనుల వివరాలను వాటర్ గ్రిడ్ ఈఈ సురేశ్, డీఈ దినేశ్, ఈఈ లలితలను అడిగి తెలుసుకున్నారు. పైప్‌లైన్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం దాదాపు పూర్తయిందని, జనవరి 31 వరకు మోటార్లు బిగించి ట్రయల్ రన్ ప్రారంభిస్తామని డిప్యూటీ స్పీకర్‌కు అధికారులు వివరించారు. మిగతా పనులను త్వరలో పూర్తి చేసేలా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాపై విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆటోస్టార్టర్లను బిగించకుండా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. ఎలాంటి లోటు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆదేశించారు. మిషన్ కాకతీయ-4 విడుత పనులపై ఆమె ఇరిగేషన్ ఈఈ ఏసయ్యను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని ఈఈని ఆదేశించారు. నాలుగో విడుత పనులపై ఆమె ఆరా తీశారు. భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంపై జేసీ నాగేష్, ఆర్డీవో నగేష్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీఆర్ శాఖ తరపున జరుగుతున్న పనులపై ఈఈ వెంకటేశ్వర్‌రావు, డీఈ జగదీశ్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులను త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆదేశించారు.

ఆర్అండ్‌బీ అధికారులపై ఆగ్రహం

మెదక్ నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ పనులు నత్తనడకన సాగుతున్నాయని.. అధికారులు ఏం చేస్తున్నారని ఆర్అండ్‌బీ ఈఈ, ఏఈలపై డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మెదక్- చేగుంట, ఇతర రోడ్ల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల జాప్యంపై ఆర్అండ్‌బీ ఈఈ చంద్రయ్య, డీఈ, ఏఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, జడ్పీటీసీ లావణ్యరెడ్డి, వైస్ చైర్మన్ రాగి అశోక్ తదితరులు ఉన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి